AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com

శుక్రవారం 4, జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 242 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews | akshithatelugudaily



AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure


# బీసీ రిజర్వేషన్లకై రైల్ రోకో

- అఖిలపక్షం కోసం బిజెపి రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్

వివరాలు 2లో..



బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు.

# ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్



- ప్రపంచంతోనే పోటీ
- పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రం
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్
- మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభం
- సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



# ఫార్ములా కేసులో ఎసిబి విచారణ



వివరాలు 2లో..

## హాజరైన అరవింద్ కుమార్

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది.

# టిటిడి అక్రమాలపై చంద్రబాబుకు లేఖ రాస్తా: లక్ష్మణ్

**తిరుమల, అక్షిత ప్రతినిధి :**



గత జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమలలో చాలా అక్రమాలు జరిగాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. గతంలో ఉన్న టీటీడీ పాలకమండళ్లు భారీగా అవినీతి, అక్రమాలకు పాల్పడాయని విమర్శించారు. గురువారం ఉదయం వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో వెంకటేశ్వర స్వామివారిని లక్ష్మణ్ దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వామి వారి లడ్డూలో జరిగిన కల్తీ భక్తులను ఆందోళనకు గురిచేసిందని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో తిరుమలలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరపాలని సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తానని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# పేదల మనిషిని భయపడను

- సమస్యల పరిష్కారం కోసం నా దగ్గరకు వస్తారు
- నా బిడ్డ రాజకీయం గురించి ఆమె అభీష్టానికే వదిలేశాం
- పేదలు, బిసిల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా
- కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక
- మీనాక్షి ముందుకు కొండా దంపతులు



వార్త 2లో

తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన
- ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు

ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు.



2లో

# ఫార్ములా కేసులో ఏసిబి విచారణ

## హాజరైన అరవింద్ కుమార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండుసార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడోసారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రధానంగా క ఏబినేట్ అనుమతి లేకుండా నిధుల బదలాయింపుపై ప్రశ్నించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీసింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకపోవడం.. మంత్రివర్గం ఆమోదం పొందకపోవడం.. తదుపరి మూడేళ్లపాటు రేస్‌ల నిర్వహణకు రూ.600 కోట్ల మేర చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడాన్ని అంతర్గత విచారణలో ప్రభుత్వం తప్పుపట్టింది. ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే రూ.54.88 కోట్ల మేర చెల్లించడాన్ని తీవ్ర నేరంగా పరిగణించింది. దీనిపై ప్రస్తుతం ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాము నిధులు విడుదల చేసినట్లు అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా కొనసాగిన అర్వింద్‌కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వడంతోపాటు ఏసీబీ విచారణలోనూ అంగీకరించారు.

# పేదల మనిషిని భయపడను

**సమస్యల పరిష్కారం కోసం నా దగ్గరకు వస్తారు**

**నా బిడ్డ రాజకీయం గురించి ఆమె అభీష్టానికే వదిలేశాం**

**పేదలు, బిసిల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా**

**కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక**

**మీనాక్షి ముందుకు కొండా దంపతులు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కలిసి ఆయన హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో భేటీ అయ్యారు. ఉమ్మడి వరంగల్‌లో జరుగుతున్న అంశాలపై ఆమెకు నివేదిక ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకరి గురించి నేను కామెంట్ చేయను. నాకు ప్రజాబలం ఉంది. చాలా కేసులకే నేను భయపడలేదు.. భయం లేదని ముందు నుంచీ చెబుతూనే ఉన్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాం కాబట్టే జనం నా దగ్గరికి వస్తారని అన్నారు. నేను బీసీ కార్డు పట్టుకునే బతుకుతున్నా. పేదల సమస్యలు పరిష్కరిస్తాను కాబట్టే జనం నా దగ్గరికి వస్తారు. పనిచేసే వారిపైనే కొందరు రాళ్లు వేస్తారు. నడిచే ఎద్దునే పొడుస్తారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా గెలిపించే బాధ్యత నేను తీసుకుంటానని మీనాక్షి నటరాజన్‌తో చెప్పా. మా సేవల్ని పార్టీ ఉపయోగించుకోవాలని కాంగరెస్ ఇన్‌ఛార్జ్‌ను కోరా. కాంగ్రెస్ పార్టీని బతికించడమే నా ఉద్దేశం. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం నా లక్ష్యం. రేవంత్‌రెడ్డిని ఇంకో పదేళ్లు ముఖ్యమంత్రిగా చూడాలి. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు అండగా నిలుస్తానని అన్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరగబోయే ఖర్గే సభపై చర్చించాం. వరంగల్ నుంచి ఎంత మంది వస్తారనే అంశంపై మాట్లాడాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచేలా కృషి చేస్తా. ఎమ్మెల్యేలను మళ్లీ వరంగల్‌లో గెలిపించడమే నా బాధ్యత. నేను ఎవరికీ భయపడేది లేదు. ఎలాంటి గ్రూపు రాజకీయాలతో నాకు సంబంధం లేదని కొండా మురళి తెలిపారు.తన కూతరు రాజకీయం గురించి తనకు తెలియదని, ఆమెకు సొంతంగా ఆలోచనలు ఉంటాయని, ఆమె ఆలోచనలను అడ్డుకునే హక్కు తనకు లేదన్నారు. ఇకపోతే తనకు ఇచ్చిన శాఖలకు న్యాయం చేస్తున్నానని మంత్రి కొండా సురేఖ అన్నారు. నిబంధనల ప్రకారమే పని చేస్తున్నాను. నా శాఖలో ఉన్న ఫైల్స్ అన్నీ పరిశీలించుకో వచ్చు. మంత్రిగా ఇప్పటివరకు ఎలాంటి తప్పులు చేయలేదు. సుష్మితలో పారేది కొండా మురళి, కొండా సురేఖ రక్తం. ఆమెకు మా ఆలోచనలు వంశపారంపర్యంగా రావడంలో తప్పు లేదు. సుష్మిత రాజకీయ ఆలోచనలను తప్పు పట్టలేం. భవిష్యత్తు ఎలా ప్లాన్ చేసుకోవాలో నిర్ణయించే అధికారం ఆమెకు ఉంది.

# బీసీ రిజర్వేషన్లకై రైల్ రోకో

**అఖిలపక్షం కోసం**

**బిజెపి రావాలి**

**రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బిసి నేతలు ఒత్తిడి తేవాలి**

**17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించరాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

# ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్

**ప్రపంచంతోనే పోటీ**

**పెట్టుబడులకు ఆకర్షణ కేంద్రం**

**డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్**

**మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభం**

**సీఎం రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**



హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు. మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.

# ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

**రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టిపు వాణిజ్యం**

**ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు...పార్లమెంటులో ప్రసంగం**

**భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు ఉన్నట్లు ప్రకటన**

**ఆశ్చర్య పోయిన పార్లమెంట్ సభ్యులు**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**









ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ ద్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు. భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు, వివిధ రాష్ట్రాలను పరిపాలించే 20 వేర్వేరు పార్టీలు, 22 అధికారిక భాషలు, వేలాది మాండలికాలు ఉన్నాయని మోదీ చెప్పారు. భారతదేశానికి వచ్చిన ప్రజలను ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా స్వాగతించడానికి ఇదే కారణమని ప్రధాని అన్నారు. 'ఇవాళ మన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు, ఘనా బిడ్డ డాక్టర్ క్వామే న్క్రుమాకు నివాళులర్పించే గౌరవం నాకు లభించిందని' అన్నారు. ఘనా పర్యటలో ప్రధాని మోదీ ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశిష్ట రాజనీతి, ప్రభావవంతమైన ప్రపంచ నాయకత్వానికి గుర్తింపుగా ఆ దేశ అధ్యక్షుడు జాన్ డ్రామణి మహామా చేతుల మీదుగా ఘనా జాతీయ గౌరవం 'ఆర్డర్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఘనా' పురస్కారాన్ని అందుకున్నారు. 1.4 బిలియన్ల భారతీయుల తరపున ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పిన మోదీ.. ఈ గౌరవాన్ని భారతదేశ యువత ఆకాంక్షలు, సాంస్కృతిక, సంప్రదా యాలు, వైవిధ్యం, ఇంకా ఘనా - భారత్ మధ్య చారిత్రక సంబంధాలకు అంకితం చేశారు. ఈ గౌరవాన్ని అందించినందుకు ఘనా ప్రజలకు, ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ దేశంలో పర్యటించడం తనకు లభించిన గౌరవమని హర్షం వ్యక్తంచేశారు. ఘనా ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతోందని కొనియాడారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఏర్పడిన ప్రపంచక్రమం వేగంగా మారుతోంది. సాంకేతికతలో విప్లవం, గ్లోబల్‌సౌత్‌లో ఎదుగుదల ఆ మార్పునకు దోహదం చేస్తున్నాయి. గ్లోబల్‌సౌత్ గళం వినిపించకుండా ఆ పురోగతి సాధ్యంకాదు అన్నారు. 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని మా ప్రజలు సంకల్పంతో ఉన్నారు. బలమైన భారత్.. సుస్థిరమైన ప్రపంచానికి దోహదం చేస్తుంది. ఆఫ్రికా అభివృద్ధి దిశగా చేసే ప్రయాణంలో మా సహాయాన్ని అందిస్తాం. మన దేశాల పురోగతికి పరస్పరం సహకరించు కుందామని మోదీ పిలుపునిచ్చారు. జీ20కి భారత్ సారథ్యం వహిస్తోన్న తరుణంలోనే ఆ గ్రూప్‌లో ఆఫ్రికా యూనియన్ శాశ్వత సభ్యత్వం పొందడం ఆనందకరమని వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఔషధ తదితర రంగాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. గత మూడు దశాబ్దాల్లో భారత ప్రధాని ఒకరు ఘనాను సందర్శించడం ఇదే ప్రథమం.



# జిల్లాలో మొదటి స్థానం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ పుత్రిక ప్రకటనలు వారు మాట్లాడుతూ. ఈ విద్యా సంవత్సరం 202 నూతన అడ్మిషన్లు సాధించి జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నది పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 460గౌరవ కలెక్టర్ మరియు డీఈఓ ఆదేశాల మేరకు ఏప్రిల్ మాసం నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తిరుమలగిరి మరియు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కలిపి 650 పైన నివాసాలను ఉపాధ్యాయులు సందర్శించడం జరిగినది. ఉపాధ్యాయులంతా నాలుగు టీములుగా ఏర్పడి ప్రతి ఇంటికి సమాచారాన్ని సేకరించారు. దాదాపు 350 మంది విద్యార్థుల సమాచారాన్ని సేకరించి మూడు విడతలుగా ఇంటింటికి తిరిగి సమాచార సేకరణ చేసి రెండవ దఫా మొబైల్ ద్వారా మాట్లాడడం మూడవ దశ ఇంటికి వెళ్లి అడ్మిషన్ ఫామ్ నింపుకోవడం జరిగినది తదుపరి జూన్ 1వ తేదీ నుంచి విద్యార్థులు తల్లిదండ్రులు ఆధార్ కార్డుతో పాఠశాలకు హాజరు కావాలని కోరగా జూన్ 1 నుంచి జూలై మూడవ తేదీ వరకు మొత్తం 202 మంది నూతన అడ్మిషన్లు తీసుకోవడం మొత్తం విద్యార్థుల సంఖ్య 460 2024–24విద్యా సంవత్సరంలో 74 మంది పదవ తరగతి పరీక్షలు హాజరై నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం విద్యార్థులు క్రమశిక్షణలో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవడం కార్పొరేట్ స్కూల్ స్థాయిలో పాఠశాలలో వసతులు కల్పించడం అన్నిటి ఫలితంగా మరియు ఉపాధ్యాయులు ఎండాకాలం సెలవుల్లో కూడా ప్రతి ఇల్లు తిరగడం పాఠశాల గొప్పతనాన్ని వివరించడం వల్ల ఈ విజయం సాధించడం జరిగినది ఈ విజయములో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరు పేరు నా జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి , మండల విద్యాశాఖ అధికారి, విద్యార్థినీ విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులు పుర ప్రముఖులు పత్రికా విలేకరులు అందరికీ పేరుపేరునా వందనాలు అభివందనాలు తెలిపారు.

## విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్ధ విపత్తు నిర్వహణ

ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్

కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి జిల్లా విపత్తును ఎదుర్కొనే చర్యలపై అధికారులతో సమీక్షించిన ఎన్డీఎంఏ అధికారుల బృందం






**వరంగల్, అక్షిత బ్యూరో:**

విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్ధ విపత్తు నిర్వహణ సాధ్యమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(ఎన్డీఎంఏ) సీనియర్ అధికారుల బృందం పేర్కొంది. ఎన్డీఎంఏ జాయింట్ అడ్వైజర్ నావల్ ప్రకాష్ , అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్లు వసీం ఇక్బాల్, డాక్టర్ గౌతమ్ కృష్ణ, సంద్రా, అనుపమా, గురువారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలపై కూడా చర్చించారు. వరదల సమయంలో బాధితులకు చేయూతనివ్వడం, పునర్మిర్మాణ చర్యల్లో అధికార యంత్రాంగం చూపిన చొరవను కూడా బృందం సభ్యులు ప్రశంసించారు.ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సరైన సన్నద్ధత విషయంలో ప్రతి శాఖా తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించడం కీలకమని చెప్పారు. చట్ట ప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి వైపరీత్యాలపై రియల్టైమ్ హెచ్చరికల వ్యవస్థలో సచేత్ కీలక మైలురాయి అని, ఈ యాప్ పై అధికారులతో పాటు ప్రజలకు ముఖ్యంగా గ్రామస్తులలో అవగాహన కల్పించాలని సూచించారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను పొందుపరచడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.అగ్నిమాపక, పంచాయతీ, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక శాఖ, పోలీస్, వ్యవసాయ శాఖల ద్వారా వరదలు సంభవించినప్పుడు చేపట్టే చర్యలపై ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సంబంధిత పాల్గొన్నారు.

## జనగామలో వైభవంగా గోరంటాకు పండుగ....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఆషాడ మాసం పండుగ మహోత్సవం... సందర్భంగా జిల్లా కేంద్రం జనగామలోని దుర్గా నగర్ కాలనీలో కౌండిన్య క్వీన్స్ మహిళా మండలి ఆధ్వర్యంలో... గోరింటాకు పండుగ మహోత్సవం... బుధవారం వైభవంగా నిర్వహించారు. సభ్యులందరూ నిర్దేశిత కాలంలో సమావేశమై అమ్మవారి విగ్రహానికి అలంకరణ చేసిన అనంతరం వరుసగా అందరూ గోరంటాకు పెట్టుకొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సంబంధించిన భక్తి పాటలు తరించారు. ఈ వేడుకలో దూడల శోభారాణి, కన్నా స్రవంతి, కుర్రముల మాధవి, గోపగొని జ్యోతి, బిక్కిమంగా, వి. విజయ, దూసరి కవిత, బైరగోని సుజాత, మేకపోతుల హేమలత, బైరగోని నిర్మల, వనమైన పావని, గునిగంటి వెన్నెల, శ్రీరాం సంధ్య, దుడుక లహరి, దూడల సవిత, నాసగొని కవిత, కొయ్యడ ఉమా, కన్న సత్యమ్మ, తాళ్ళపెల్లి హరిత తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం...!





### ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల కలల సాకారం చేస్తున్నాం...!!

### లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలి...!!!

### అధికారులు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణాలలో పూర్తి సహకారం అందించాలి...!!!!

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం జిల్లా కేంద్రంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్ ల్లో ఆర్డీఓ ఆధ్వర్యంలో... జనగామ నియోజక వర్గస్థాయి సమావేశంలో... ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను... అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్ (స్థానిక సంస్థలు), రోహిత్ సింగ్ (రెవెన్యూ), లతో కలిసి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని జనగామ మున్సిపాలిటీ, జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు 816 మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో... నిరుపేదల కలల సాకారం చేస్తున్నామన్నారు.జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించి... సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డు ల పంపిణీకి శ్రీకారం చుట్టబోతున్నామని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టి నిరుపేదలను ఆదుకున్నామన్నారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, 500 రూ.లకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం వంటి ప్రభుత్వ పథకాలను నిరంతరంగా... కొనసాగిస్తున్నారు. వ్యవసాయం పండుగలా చేపట్టేందుకు రైతన్నకు పెద్ద పీట వేశామన్నారు. రైతులు పండించిన ధాన్యం కు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేసామన్నారు. నిరుపేదలు ధనికులు లాగా సన్నబియ్యం తో కడుపునిండా భోజనం చేయాలని, సన్నాలు పండించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించేందుకు 500 రూ.లు బోనస్ గా ఇచ్చామన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు రైతు భరోసా పథకం అమలు చేశామన్నారు.లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించుకుంటే అధికారులు, ప్రజాప్రతినిధులు తో స్వయంగా ఇంటికి వచ్చి ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్, ఆర్డీఓ గోపిరామ్, హౌసింగ్ పీడి మాతృ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జనగామ నియోజకవర్గ స్థాయి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.



## సోక్ పిట్ లను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిర్మించాలి...!

### ఎరువులు, విత్తనాల విక్రయాల వివరాలు నమోదు చేయాలి...!!

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేపట్టాలి...!!!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్... లింగాల ఘనపూర్ మండలంలో పర్యటించి... మ్యాజిక్ సోక్ పిట్ నిర్మాణాలను, ఫెస్టిలైజర్ షాపును, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు.సోక్ పిట్ నిర్మాణాన్ని పరిశీలించి ప్రతి ఒక్కరూ



నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాలను పరిరక్షించుకునేందుకు సోక్ పిట్ ల నిర్మాణాలు అవసరమన్నారు.చుక్క నీరు కూడా వృధాగా పోనీయరాదని, భూగర్భ జలశాతం పెంపుకు కృషిచేయాలన్నారు.ఫెస్టిలైజర్ షాప్ ను తనిఖీ చేశారు. ధరల పట్టికను ప్రదర్శింప చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను విక్రయించేటప్పుడు రిజిస్టర్ లో ఊరు, పేరు, సెల్ నెంబర్ లను నమోదు చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం బండ్ల గూడెం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్దిదారులు తో మాట్లాడారు. ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చును ఆడిగి తెలుసుకున్నారు. ఏ సామాగ్రికి ఎంత ఖర్చు చేస్తున్నారని లబ్దిదారుల నుండి తెలుసుకుంటూ ఖర్చు తగ్గించుకుంటూ ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్,ఇతర అధికారులు...తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై వ్యాపారాలతో, ప్రజలకు ఇక్కట్లు

### పట్టింపు లేని బల్దియా అధికారులు,ప్రమాదాల బారిన పడుతున్న ప్రజలు,మార్కెట్ వ్యాపారస్తులు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ సంబంధించి గతంలో అనేకసార్లు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు రోడ్ల పైన కూరగాయలమ్మే వారిని నియంత్రించి ప్రమాద బారి నుంచి ప్రజలను కాపాడేందుకు మార్కెట్లోనే వ్యాపారం చేసుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎన్ని సార్లు విన్నవించిన చెత్తబుట్టదాకలే చేస్తున్నారని, ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం మాట్లాడుతూ కాజీపేట వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ గురించి అనేకసార్లు కాజిపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రాలు అందజేశనని కానీ అధికారులు చూసి చూడనట్టుగా ముఖం చాటేస్తున్నారని. దీనివల్ల రోడ్ల పైన చిరు వ్యాపారులు కూరగాయలు అమ్మడంతో మార్కెట్లోకి ఎవరూ రావడం లేదని మార్కెట్లో వ్యాపారులు జరగడం లేదని దీనిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కమిషనర్ ని హెచ్చరిస్తున్నామన్నరు. లేనియెడల వెంకటలక్ష్మి కూరగాయల మార్కెట్ వ్యాపారులచే కాజీపేట మున్సిపల్ కార్పొరేషన్ను ముట్టడిస్తామని . చేతకాకపోతే కమిషనర్ తక్షణమే రీజన్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి చుట్టుపక్క గ్రామాల ఆసాములు వ్యాపారస్తులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు చాంద్ పాషా, మార్కెట్ అధ్యక్షులు నిషాని బిక్షపతి, ఏసు, కలమ్మ ,కొమరమ్మ ,స్వరూప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# స్పష్టత లేని జనగణన!

## సంపాదకీయం...

**చాలా కాలంగా ఆలస్యం అవుతూ వచ్చిన జన గణనను 2027లో చేపట్టడానికి మోడీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఈ గెజిట్‌లో మోడీ వాగ్దానం చేసిన కులగణనకు సంబంధించి స్పష్టత లేకపోవడం సహజంగానే విమర్శలకు దారి తీసింది. అలాగే తమ ప్రత్యేక అస్తిత్వాన్ని, విశ్వాసాలను గుర్తించే విధంగా జన గణన ప్రక్రియలో తగు విధానాలను అమలు చెయ్యాలని ఆదివాసీ/షెడ్యూల్డ్ ట్రైబ్‌లు సుదీర్ఘ కాలంగా చేస్తున్న డిమాండ్‌పై ఎలాంటి ప్రస్తావనా లేదు. జనాభా లెక్కింపులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రాంతాల వారీగా ఆయా వ్యక్తుల మత విశ్వాసాలను కూడా నమోదు చేస్తారు. హిందూ మతం, క్రైస్తవం, బౌద్ధం, ఇస్లాం, జైన, సిక్కు మతాలకు సంబంధించి నిర్దిష్ట ప్రస్తావనలు ఉన్నాయే తప్ప మిగిలిన అన్ని మత విశ్వాసాలను ఒకే గాటన కడుతూ 'ఇతర మత విశ్వాసులు' అన్న కాలమ్‌ను పొందుపరిచారు. షెడ్యూల్డు తెగలకు సంబంధించిన ప్రత్యేక మత విశ్వాసాలను ప్రస్తావించడానికి ఎక్కడా అవకాశం లేదు. ఏ రకంగా చూసినా ఇది రాజ్యాంగ ఉల్లంఘనే.**



### రాజ్యాంగ విరుద్ధ చర్య

షెడ్యూల్డు తెగల ప్రజానీకం నమ్మకాలు, విశ్వాసాలు, సంప్రదాయాల పరిరక్షణకు సంబంధించిన నిర్దిష్టమైన హామీలు రాజ్యాంగం లోని ఐదు, ఆరవ షెడ్యూల్‌లో పొందుపరచబడి ఉన్నాయి. దీనికి తోడు 371ఎ, 371బి అధికరణాలు నాగాలాండ్, అస్సాం ప్రజానీకం అనుసరించే సంప్రదాయ సూత్రాలు, ఆచరణల పరిరక్షణకు హామీ ఇస్తున్నాయి. ఏ వ్యక్తి అయినా తాను నమ్మిన మతాన్ని ఆచరించేందుకు, ఆ మతం గురించి ప్రచారం చేసుకునేందుకు రాజ్యాంగం లోని 25వ అధికరణం హక్కులు కల్పించింది. మత క్రతువుల నిర్వహణకు 26వ అధికరణం స్వేచ్ఛను కల్పిస్తున్నది. కాబట్టి షెడ్యూల్డు తెగల ప్రజా సముదాయాలకు ఉన్న ఈ హక్కులను వాస్తవ రూపంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రకృతి ఆరాధన, వారసత్వ సంప్రదాయాల ఆధారంగా షెడ్యూల్డు తెగల ప్రజానీకం అనుసరించే వైవిధ్యభరితమైన మత విశ్వాసాలను జనాభా లెక్కింపు ప్రక్రియ సహా న్యాయపరమైన, విధానపరమైన ప్రతి మౌలిక చట్రంలో పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్నది. జనాభా లెక్కింపు పత్రాలలో కేవలం ఆరు మతాలను మాత్రమే పేర్కొని మిగిలిన మత విశ్వాసాలను గంపగుత్తగా 'అన్య మత విశ్వాసాల' కోవకు కుదించడం రాజ్యాంగంలోని 25వ అధికరణాన్ని ఉల్లంఘించడమే. షెడ్యూల్డు తెగల ప్రజానీకం ప్రధాన స్రవంతి మతాలతో ఏదో ఒక దానితో గుర్తింపు పొందాల్సిన అగత్యానికి నెట్టబడుతున్నారు. 2011 జనాభా లెక్కలలో కూడా ఈ రకమైన పొరబాట్లు దొర్లాయి. ఆనాటి జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో షెడ్యూల్డు తెగల ప్రజల సంఖ్య 10.43 కోట్లు (120 కోట్ల జనాభాలో 8.6 శాతం). 2011 జనాభా గణన నివేదికలో పట్టిక సి-01ను పరికిస్తే 'అన్య మత విశ్వాసులు' కాలమ్‌లో 79 లక్షల మంది మాత్రమే (అంటే షెడ్యూల్డ్ తెగల జనాభాలో కేవలం 0.66 శాతం మంది మాత్రమే) నమోదయ్యారు. అంటే మెజారిటీ షెడ్యూల్డు తెగల ప్రజానీకం తమ మత విశ్వాసాలను స్పష్టంగా ప్రకటించుకునే అవకాశం లేక ఏదో ఒక ప్రధాన మతాన్ని ఆశ్రయించారని స్పష్టం అవుతున్నది. ఇది అన్యాయం. అక్రమం. మెజారిటీ ఆదివాసీ ప్రజానీకం మారుమూల కుగ్రామాల్లో నివసిస్తుండం మూలంగా 'అన్య మత విశ్వాసులు' అన్న మాటకు వాస్తవ అర్థం ఏమిటో తెలుసుకునే స్థితిలో లేరు. ఎక్కడైతే ఆదివాసీ సంఘాలు బలంగా ఉన్నయో వారి జోక్యం మూలంగా కొద్ది మేరకైనా 'అన్య మత విశ్వాసులు'గా నమోదయ్యారు. జనాభా లెక్కల నివేదికలో అనుబంధంగా చేర్చిన పట్టికలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది. జార్ఖండ్‌లో సంఘాల కృషి మూలంగా 49 లక్షల మంది అన్య మత విశ్వాసుల పట్టికలో తాము ఆచరించే 'సర్న' మతం నమోదయ్యింది. గోండులు అత్యధికంగా నివసించే మధ్యప్రదేశ్‌లో కేవలం 10 లక్షల మంది మాత్రమే అన్య మత విశ్వాసుల పట్టికలో తమ గోండు మతాన్ని నమోదు చేసుకోగలిగారు. అన్య మత విశ్వాసుల 'కాలమ్'లో తాము ఆచరించే మతాన్ని నమోదు చేయించుకోవచ్చునే ఎరుక లేకపోవడం మూలంగా ఈ లోపం జరిగింది. ఆదివాసుల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతున్న ప్రస్తుత రాజకీయ నేపథ్యంలో ఈ సమస్య మరింత ప్రాధాన్యత సంతరించుకున్నది. గత పదేళ్ళుగా ఆర్.యస్.యస్, దీని అనుబంధ శక్తులు %క్రైస్తవ మిషనరీలు, ఎస్టీలలో క్రైస్తవ మతాన్ని స్వీకరించిన జనాభాను లక్ష్యంగా చేసుకుని భౌతిక దాడులకు తెగబడు తున్నాయి. 'ఘర్ వాపసీ' పేరిట మతాంతీకరణకు పాల్పడుతున్నాయి. మోడీ ప్రభుత్వ అండదండలతో పెట్రేగిపోతున్న కాషాయ పరివార శక్తులు 'వనవాసీలు' (గిరిజనులు) చారిత్రకంగా హిందువులలో అంతర్భాగమే అనే ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. షెడ్యూల్డు తెగల ప్రజానీకాన్ని హైందవీకరిస్తున్నాయి. రాజ్యాధికారాన్ని అడ్డం పెట్టుకుని వివిధ తెగల పెద్దలను నయానో, భయానో ఈ హైందవీకరణ ప్రాజెక్టును అమలు చేస్తున్నాయి. షెడ్యూల్డు తెగల ప్రజలు నివసించే ప్రాంతంలో హిందూ దేవాలయాలు స్థాపించడం, ఆయా తెగల ప్రజానీకం ఆచరించే సంప్రదాయాలను హైందవ సంప్రదాయాలతో మిళితం చెయ్యడం, కట్టుకథలు ప్రచారం చెయ్యడం, ఆదివాసులు హనుమంతుడి వారసులని నమ్మబలకడం, అయోధ్యలో రామమందిర నిర్మాణం కోసం అంటూ గిరిజనుల నివాస ప్రాంతాలు, వనదేవతలను నెలకొల్పిన చోట్ల నుండి మట్టి సేకరించడం ద్వారా వారి అస్తిత్వాన్ని క్రమంగా మసకబారుస్తున్నారు. వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ తరపున నిర్వహిస్తున్న ఏకలవ్య పాఠశాలల్లో షెడ్యూల్డు తెగల ప్రజానీకం సంప్రదాయాలు, సంస్కృతిని నేర్పడానికి బదులు హిందూ మతాచారాలు, పండుగల ప్రాశస్త్యం హిందూ శ్లోకాలు నేర్పుతున్నారు. ఈ పాఠశాలల నిర్వహణ కోసం ఆర్.యస్.యస్‌కు కావాల్సిన నిధులను కార్పొరేట్ కంపెనీలు తమ సామాజిక బాధ్యతా నిధి నుండి కుమ్మరిస్తున్నాయి. షెడ్యూల్డు తెగల ప్రజానీకం తమ అస్తిత్వాన్ని కోల్పోయి హిందూ మతంలోకి ఇమిడిపోయేలా చెయ్యాలన్న ఆర్.యస్.యస్ బృహత్తర ప్రణాళికలో భాగంగానే ఇదంతా సాగుతున్నది. షెడ్యూల్డు తెగల ప్రజానీకం పట్ల ఆర్.యస్.యస్ అనుసరించే ద్వంద్వ ప్రమాణాలను గమనిస్తే ప్రజా సముదాయాన్ని ఆర్.యస్.యస్ ఎలా వంచిస్తున్నదో స్పష్టం అవుతుంది.

## సీఎం గారి సభ స్థలాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మండలంలోని పాలిటెక్నిక్ కాలేజ్ మరియు వ్యవసాయ మార్కెట్ అదేవిధంగా సీఎం గారి సభ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పి రాంబాబు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.ఆర్ ప్రసాద్ ఆర్. ఐ లు ఎస్సై వెంకటేశ్వర్లు , మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్,జిల్లా యువజన నాయకులు కందుకూరి అంబేద్కర్, ఎండి ఆఫీస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట తహసీల్దార్ గా రామానుజాచారి...

**అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చున్నపేట మండల తహసీల్దార్ గా రామానుజాచారి... గురువారం బాధ్యతలు చేపట్టారు. బచ్చున్నపేట రెవెన్యూ కార్యాలయంలో కొంతకాలం డిప్యూటీ తహసీల్దార్ గా.. తదుపరి తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఫణి కిషోర్, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రస్తుతం రఘునాథపల్లి మండలం తహసీల్దారుగా బదిలీపై వెళ్లారు. నర్మెట మండలం లో కొంతకాలంగా తహసీల్దార్ గా పనిచేసిన రామానుజాచారి... బచ్చున్నపేట తహసీల్దారుగా విధుల బాధ్యతలు చేపట్టారు. రఘునాథ్ పల్లి లో డీటీ గా పనిచేసిన శంకర్ బదిలీ పై బచ్చున్నపేట డిటీ గా విధుల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన వారు మాట్లాడుతూ... భూ భారతి రైతుల సమస్యలు ఏమున్నా మధ్యవర్తుల పైరవీల్లేకుండా నేరుగా సంప్రదించాలని, సమస్యలు పరిష్కరించుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఐ వంశీకృష్ణ, ఏ ఆర్ ఐ మునివర్ , యాకయ్య , నాగరాజు , రెవెన్యూ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా ఏమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు



**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ జన్మదిన వేడుకలు చందంపేట మండలం, పోలేపల్లి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో ఘనంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ చందంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై బెల్ట్ చందంపేట మండల యువజన అధ్యక్షులు సాయిరాథోడ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం అని, వారికి కావలసిన సామాగ్రిని అందజేయడంలో యువజన కాంగ్రెస్ ముందు వరుసలో ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజకవర్గ ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పగిళ్ల శివప్రసాద్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ ఎడ్ల గిరి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కెసియ నాయక్, సుభాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మన్మధ రెడ్డి, మల్లారెడ్డి, అనంతగిరి, రమేష్ నాయక్, రామకృష్ణ యాదవ్, యువజన కాంగ్రెస్ నాయకులు రవి వర్మ, బొమ్మ శ్రీను, ప్రభాకర్, అంజి, మనోజ్, పాఠశాల హెడ్మాస్టర్ సామ్యా నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కి గురైన వాహనాను పట్టుకుని,యజమానులకు అందించిన పోలీసులు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దొంగిలించబడిన 10 ద్విచక్రవాహనాలను సంబంధిత బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు. హనుమకొండ ట్రాఫిక్



పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన 2024 డిసెంబర్ నెల నుంచి ఇప్పటివరకు దొంగిలించి నడుపుతున్న 10 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు ( బాధితులకు) అప్పగిచారు. అందులో భాగంగా గురువారం అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ రాయల ప్రభాకర్ రావు మహబూబాబాద్ కి చెందిన ద్విచక్రవాహనాన్ని అట్టి వాహన యజమానికి అందించారు. వాహనాల తో పాటు దొరికిన నేరస్తులను సంబంధిత పోలీస్ వారికి అప్పగించారు. హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి వరంగల్ ఎసిపి సత్యనారాయణ, హనుమకొండ ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సుంకరి నరసవ్వ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ చామల

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ మాజీ ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్ తల్లీ సుంకరి నర్సవ్వ (62) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందినందున, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లు గురువారం మృతురాలి నివాసానికి




చేరుకొని నర్సవ్వ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. వారి వెంట ఉన్న వారిలో ఏఎంసి చైర్మన్ శ్వేత వెంకటాచారి, మాజీ జడ్పిటిసిలు గిరి కొండల్ రెడ్డి, కొమ్ము నరసింహా రావు, చేర్యాల మండల శాఖ అధ్యక్షులు కొమ్ము రవి, పిఏసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు గౌడ్, మరియు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, బీమా లక్ష్మణ్, మరియు మాజీ కౌన్సిలర్లు ముత్యాల యాదగిరి, సందుల సురేష్, నాయకులు రాకేష్ కృష్ణ, పల్లె కనకయ్య, వి రఘువీరు, ఎం బాలరాజు తదితర నాయకులు ఉన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ మహాసభ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కూరాకుల నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం వలన జరిగినవారి దశదిన కర్మ కార్యక్రమ లో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుమారులు కూరాకుల కొండయ్య కూరాకుల రాంబాబు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదవులు గొర్రెల సంఘాల అభివృద్ధి గురించి చర్చించగా ముందుగా యాదవుల మంతా కలహాలు విమర్శలు మానుకొని ఐకమత్యంగా ఉండాలని, అసలే ఈ రోజులలో విభజించి పాలించు రాజకీయాలు జరుగుతున్నాయని మనం ఐక్యంగా లేనప్పుడు ఎదుటివారు చులకనగా చేసి మాట్లాడే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని యాదవ సంఘాల అభివృద్ధి కార్యక్రమాల కోసం రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన యాదవ సంఘాల హక్కుల కోసం అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగిందని మన జిల్లా తరపున అఖిల భారత యాదవ మహాసభ నాయకులతోపాటు ఇతర సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారని ఇకనుంచైనా మనమంతా ఐకమత్యంగా ఉంటే మన హక్కుల్ని సాధించుకోవచ్చని సింహాద్రి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవుల నరసయ్య బట్టు రాఘవయ్య వాకధాని కొండలరావు ఇమ్మడి వీరభద్రం నాగనబోయిన కృష్ణ వాకధాని కోటేశ్వరరావు పొదిల రామారావు పల్లెబోయిన శ్రీను యాదవులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# భారీ సిక్సలతో రెచ్చిపోతున్న వైభవ్ సూర్యవంశీ



**అక్షిత ప్రతినిధి :**

వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఆడుతున్నాడు. అక్కడ తనలోని మరో కోణాన్ని చూపిస్తూ, భారీ సిక్సలతో రెచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో జట్టుకు విజయాలు అందిస్తూ సంచలనంగా మారాడు. అండర్ 19 సిరీస్‌లోని మూడవ వన్డేలో కేవలం 14 పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ, ఆ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఏకంగా 24 మంది బ్యాటర్ల కంటే రెండు అడుగులు ముందున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.భారత్ యు19 వర్సెస్ ఇంగ్లాండ్ యు19 మధ్య జరుగుతున్న యూత్ సిరీస్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో అదరగొడుతున్నాడు. ముఖ్యంగా సిక్సర్లు కొట్టడంలోనూ, తన స్ట్రైక్ రేట్‌తో ప్రత్యర్థులను భయపెడుతూ దూసుకెళ్తున్నాడు.

ఈ సిరీస్‌లో అతని ప్రదర్శన, గత రికార్డులను పరిశీలిస్తే ఎంత అద్భుతంగా రాణించాడో స్పష్టమవుతుంది. రెండు జట్ల మధ్య 5 వన్డే మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. కాగా, ఇప్పటికే 3 మ్యాచ్‌లు ముగిశాయి. ఆ 3 మ్యాచ్‌లలో మొత్తం 25 మంది బ్యాటర్లు క్రీజులో తమ బలాన్ని చూపించారు. వారిలో ఒకరు వైభవ్ సూర్యవంశీ. కానీ వైభవ్ సూర్యవంశీ దరిదాపుల్లో కూడా ఎవరూ లేకపోవడం గమనార్హం. ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో యూత్ వన్డేలో వైభవ్ సూర్యవంశీ కేవలం 31 బంతుల్లో 86 పరుగులు చేసి భారత జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను 6 ఫోర్లు, రికార్డుస్థాయిలో 9 సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ ఏకంగా 277.41గా నమోదైంది. కేవలం 20 బంతుల్లోనే తన అర్థశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. ఇది భారత %ఖ%19 క్రికెట్‌లో రిషబ్ పంత్ (18 బంతుల్లో) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన అర్థశతకం. తన 86 పరుగులలో 78 పరుగులు బౌండరీలు, సిక్సర్ల రూపంలోనే వచ్చాయి. ఇది అతని విధ్వంసకర బ్యాటింగ్‌కు నిదర్శనం. ఇంగ్లాండ్‌పై కొట్టిన 9 సిక్సర్లతో, వైభవ్ సూర్యవంశీ %ఖ%19 వన్డేలలో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత బ్యాట్స్‌మెన్‌గా రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు మన్‌దీప్ సింగ్ (8 సిక్సర్లు) పేరిట ఉండేది. 20 బంతుల్లోనే అర్థశతకం సాధించి, భారత %ఖ%19 క్రికెట్‌లో రిషబ్ పంత్ తర్వాత రెండో వేగవంతమైన అర్థశతకకారిగా నిలిచాడు. వైభవ్ సూర్యవంశీ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 179 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. అతని ప్రస్తుత సిరీస్ స్ట్రైక్ రేట్ 213.09. మిగిలిన ఏ భారత %ఖ%19 బ్యాట్స్‌మెన్ కూడా సిక్సర్ల సంఖ్యలో లేదా స్ట్రైక్ రేట్‌లో వైభవ్ సూర్యవంశీకి దరిదాపుల్లో కూడా లేరు. అతని దూకుడైన ఆటతీరు, బౌండరీలు కొట్టే సామర్థ్యం, ముఖ్యంగా సిక్సర్లతో స్కోరు వేగాన్ని పెంచడం అతన్ని ప్రత్యేకంగా నిలబెడుతోంది. కేవలం 14 ఏళ్ల వయసులోనే ఇటువంటి అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. అతని అసాధారణ బ్యాటింగ్ సామర్థ్యం, సిక్సర్లు కొట్టే నైపుణ్యం చూస్తుంటే, అతను త్వరలోనే సీనియర్ జట్టులో చోటు దక్కించుకునే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



## జైస్వాల్ సెంచరీ మిస్..

**అక్షిత ప్రతినిధి :**

భారత ఓపెనర్ యశస్వి జైశ్వాల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో మరోసారి అద్భుతంగా రాణించాడు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా తరపున జైశ్వాల్ కేవలం 107 బంతుల్లో 13 ఫోర్లతో 87 పరుగులు చేసి అదరగొట్టాడు. అయితే, చిన్న తేడాతో తను ఓ పెద్ద రికార్డును మిస్ చేసుకున్నాడు. యశస్వి జైశ్వాల్ 2000 టెస్ట్ పరుగుల మైలురాయిని చేరుకోవడానికి కేవలం 10 పరుగుల దూరంలో ఆగిపోయాడు. ఒకవేళ ఈ మ్యాచ్‌లో అతను ఆ మార్క్‌ను దాటి ఉంటే, అత్యంత వేగంగా 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసిన భారత ఆటగాడిగా హిస్టరీ క్రియేట్ చేసి ఉండేవాడు.ప్రస్తుతం జైశ్వాల్ తన కెరీర్లో తన 39వ టెస్ట్ ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. అతను 2000 పరుగుల మార్క్‌ను దాటి ఉంటే, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ ల రికార్డును అధిగమించి ఉండేవాడు. వీరిద్దరూ 40 ఇన్నింగ్స్‌లలో ఈ మైలురాయిని చేరుకున్నారు. కేవలం 21 టెస్ట్ మ్యాచ్‌లలోనే, జైశ్వాల్ ఇప్పటికే 1990 పరుగులు సాధించాడు. ఇందులో 5 సెంచరీలు, 12హాఫ్ సెంచరీలు ఉన్నాయి. స్వదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అతని ప్రదర్శన అద్భుతంగా ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లలో తన ఎంట్రీ టెస్టుల్లోనే సెంచరీలను సాధించాడు.యశస్వి జైశ్వాల్‌కు ఇంగ్లాండ్‌పై ఆడడం బాగా నచ్చినట్లుంది. లీడ్స్‌లో జరిగిన మొదటి టెస్టులో సెంచరీ సాధించిన తర్వాత, రెండో టెస్టులో ఏకంగా 87 పరుగులు చేశాడు. గతేడాది ఇంగ్లాండ్ భారత్‌లో పర్యటించినప్పుడు కూడా జైశ్వాల్ ఆ సిరీస్‌లో అద్భుతంగా ఆడి, ఐదు మ్యాచ్‌లలో రెండు డబుల్ సెంచరీలు బాదాడు. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ బ్యాట్‌తో మరోసారి ఆకట్టుకున్నప్పటికీ, సెంచరీని చాలా తక్కువ తేడాతో మిస్ చేసుకున్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో 87 పరుగుల వద్ద ఔటయ్యాడు.కేఎల్ రాహుల్‌తో కలిసి ఓపెనింగ్ బ్యాటింగ్‌కు వచ్చిన జైశ్వాల్, రాహుల్ కేవలం 2 పరుగులకే క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడంతో బాధ్యతను తన భుజాల మీద వేసుకున్నాడు. స్కోరు 15 పరుగుల వద్ద రాహుల్ ఔటైనప్పటికీ, జైశ్వాల్ ఎటువంటి ఆందోళన లేకుండా ఆడాడు.తను మొదట కరుణ్ నాయర్‌తో, ఆపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కీలక పార్టనర్ షిప్ బిల్డ్ చేశాడు. భారత్‌ను మంచి స్థితికి చేర్చాడు. జైశ్వాల్ దూకుడు ఆటతీరు ఇంగ్లాండ్ బౌలర్లను కలవరపెట్టింది. అయితే, 46వ ఓవర్‌లో స్టోక్స్ స్వయంగా బౌలింగ్‌కు వచ్చి మొదటి బంతికే వికెట్ తీశాడు. అతని మొదటి డెలివరీకే జైశ్వాల్ జేమీ స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. జైశ్వాల్ 107 బంతుల్లో చేసిన 87 పరుగుల ఇన్నింగ్స్‌లో 13 బౌండరీలు ఉన్నాయి. డే 1లో భారత్ మంచి స్కోరు సాధించడంలో జైశ్వాల్ కీలక పాత్ర పోషించాడు.

# ఎలక్ట్రానిక్స్, ఈవీలకు తిప్పలు

### రేర్ ఎర్త్ మెటల్స్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడమే కారణం

### దిగుమతులు నిలిచిపోవడంతో భారత పారిశ్రామిక వర్గాల్లో ఆందోళన

### మయన్మార్ నుంచి ముడి ఖనిజాలు దిగుమతి చేసుకునేందుకు అవకాశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశీయ ఆటోమొబైల్, ఈవీ (ఎలక్ట్రిక్ వాహనాలు), క్లీన్ ఎనర్జీ తదితర రంగాలు తీవ్ర గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. రేర్ ఎర్త్ మెటల్స్ (అరుదైన లోహాల) ఉత్పత్తుల ఎగుమతిపై చైనా ఆంక్షలు విధించడమే ఇందుకు కారణం. రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న చైనా మార్కెట్‌లో తన గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తుండటంతో దేశీయ పరిశ్రమలకు మరో ప్రత్యామ్నాయం కనిపించడంలేదు.స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, రక్షణ సామగ్రి, విండ్ టర్బైన్ల తయారీతోపాటు విస్తృతశ్రేణి హైటెక్, క్లీన్ ఎనర్జీ తదితర రంగాలకు రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులు ఎంతో కీలకం. ఈ లోహాల తయారీకి ఉపయోగించే ఖనిజాల మైనింగ్, ప్రాసెసింగ్, సరఫరాలో అగ్రగామిగా ఉన్న చైనా.. ప్రపంచ మార్కెట్‌లో దాదాపు 90% వాటా కలిగి ఉన్నది. గత కొన్నేండ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా విద్యుత్తు వాహనాల వాడకం, గ్రీన్ ఎనర్జీ తయారీ అధికమవడంతో రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు గిరాకీ విపరీతంగా పెరిగింది. దీంతో ప్రపంచమంతా తమపైనే ఆధారపడుతున్నదని తెలుసుకున్న చైనా ఇటీవల ఆ ఉత్పత్తుల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఫలితంగా ప్రపంచమంతటా ఈవీ, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. అయితే, రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల్లో చైనా గుత్తాధిపత్యాన్ని తగ్గించేందుకు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా తదితర దేశాలు తమ ప్రాంతాల్లో సొంతంగా అరుదైన ఖనిజాల మైనింగ్‌ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాయి.

### నిరుడు 700 టన్నుల దిగుమతులు

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల కోసం మన దేశంలోని పరిశ్రమలు పూర్తిగా చైనా పైనే ఆధారపడుతున్నాయి. 2024-25లో సుమారు 30 మిలియన్ డాలర్ల విలువైన 700 టన్నుల ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా దేశీయ ఈవీ, గ్రీన్ ఎనర్జీ, కన్స్యూమర్ గూడ్స్ తదితర పరిశ్రమలకు ఏటేటా చైనా నుంచి దిగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. కానీ, పెట్రో ఉత్పత్తుల మాదిరిగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులకు ప్రపంచంలో మరో ప్రత్యామ్నాయం లేకపోవడం, దీన్ని అదునుగా చేసుకుని చైనా ఒక్కసారిగా ఆంక్షలు అమల్లోకి తేవడంతో దేశీయ పరిశ్రమలు విలవిల్లాడుతున్నాయి.

### ఆ ఉత్పత్తులను మనమూ తయారు చేయగలం

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తులను తయారుచేసే సామర్థ్యం తమకు ఉన్నదని ప్రభుత్వ రంగంలోని ఐఆర్ఈఎల్‌తోపాటు మిడ్‌వెస్ట్ అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్, ఎంటెల్లస్ ఇండస్ట్రీస్ తదితర సంస్థలు ఇప్పటికే భారీ పరిశ్రమల శాఖకు తెలియజేశాయి. కాగా, కేంద్ర ప్రభుత్వం ఓవైపు దేశీయంగా రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీపై దృష్టి పెడుతూనే మరోవైపు వాటి ఎగుమతులపై ఆంక్షలు సడలించేలా చైనాను ఒప్పించేందుకు దౌత్యపరంగా కృషిచేస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.

### మయన్మార్ నుంచి చైనాకు ముడి ఖనిజాలు

రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీ కోసం చైనా ఎక్కువగా మయన్మార్ నుంచి ముడి ఖనిజాలను దిగుమతి చేసుకుంటున్నది. అలా 2023లో 42 వేల మెట్రిక్ టన్నుల ముడిసరుకును దిగుమతి చేసుకున్నట్టు సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌కు చెందిన సెంట్రల్ మినరల్స్ సెక్యూరిటీ ప్రోగ్రామ్ వర్గాలు చెప్తున్నాయి. ఇదే విధంగా మనం కూడా మయన్మార్ నుంచి రేర్ ఎర్త్ మెటల్స్ ఉత్పత్తుల తయారీకి అవసరమైన ముడి ఖనిజాలను దిగుమతి చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆ వర్గాలు కోరుతున్నాయి.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# మళ్లీ రూ. 99 వేల పైకి పుత్తడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బంగారం ధరలు మరింత ప్రియమయ్యాయి. వరుసగా రెండోరోజు మంగళవారం కూడా పుత్తడి మళ్లీ రూ.99 వేల మార్క్‌ను అధిగమించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో బంగారానికి డిమాండ్ అధికంగా ఉండటంతోపాటు అంతర్జాతీయంగా కొనుగోళ్లు ఊపందుకోవడం కూడా ధరలు పెరగడానికి ప్రధాన కారణమని వర్తకులు వెల్లడించారు. దీంతో బులియన్ మార్కెట్లో 10 గ్రాముల బంగారం ధర రూ.500 అధికమై రూ.99,170 పలికింది. ఈ విషయాన్ని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర రూ.450 అధికమై రూ.98,600 పలికింది. కానీ, వెండి యథాతథంగా నమోదైంది. కిలో వెండి రూ.1,04,800గా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం ఉన్నదని, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉంటుందని నూవామా ప్రొఫెషనల్ క్లయింట్స్ హెడ్ అభిలాశ్ కోయికారా తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,342.44 డాలర్లుగా నమోదైంది.



# ప్రాంతీయతత్వాలు రెచ్చగొడుతున్న నాయకులు

### అహంకారపూరితమైన మాటలను ఆపండి

### నాయకుల మాటలపై గవర్నర్‌కు టిడిపి నేత బక్కని ఫిర్యాదు




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో కొందరు ప్రజా ప్రతినిధులు గౌరవప్రదమైన పదవులలో ఉండి విచక్షణ రహితంగా ప్రాంతీయ తత్వాలు రెచ్చగొట్టి ప్రజలలో వ్యతిరేక భావాలు సృష్టిస్తున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు ఆరోపించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్ట్రంలో కోవర్టులు ఉన్నారని వారికి విద్యుత్ కట్ చేయాలని, త్రాగునీరు ఆపాలని రెచ్చగొట్టే విధంగా ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్నారు. మరో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి శాసనసభ్యునిగా ఉంటూ రెండు రాష్ట్రాలను నీచులు పాలిస్తున్నారని, మీడియా సంస్థలను అహంకారపూరితమైన ఏక వచనంతో ఆరే, ఒరే, అనే పదాలను వాడి అవమానభరితంగా మాట్లాడారు. ఆంధ్రా ప్రాంతం అని కించపరుస్తున్నారు. శాసనసభ్యులు, చట్టాలు చేసే పెద్దలు ఎదుటి వ్యక్తులను మానసికంగా గాయపరిచే విధంగా తూలనాడే విధానం భవిష్యత్ తరాలకు ప్రమాదకరమైన వాతావరణంగా మారగలదు. ప్రజాప్రతినిధులు పార్లమెంట్ సాంప్రదాయాల నియమావళి మేరకు నడుచుకునే విధంగా చూడాలని తెలంగాణ గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన లిటిల్ ఫ్లవర్ విద్యార్థి శ్రీధర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

జూన్ 29న నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ అండర్ -14 ట్రైయత్లాన్ %-% బి పోటిల్లో మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థి కేతావత్ శ్రీధర్ జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో గెలుపొందారు. ఈ నెల 6న వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అర్హత పొందారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ మాట్లాడుతూ శ్రీధర్ ను అభినందిస్తు స్కూల్ లో విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ ఇచ్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. పిల్లలలో ఆత్మ విశ్వాసం పెరిగి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవటంలో ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జీన్సీ జయరాజన్, పాఠశాల హెడ్ మాస్టర్ సుజయకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు నీలం రమేష్, ఎం.శంకర్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## మార్కెట్ కార్యదర్శిపై దాడి తగదు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై బుధవారం మార్కెట్ వైస్ చైర్మన్ దాడి చేయడాన్ని ఖండిస్తూ మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఉద్యోగులు, కార్మికులు నల్లబ్యాడ్జిలు ధరించి గురువారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులపై దాడులు జరగడం హేయమైన చర్య అని, ఇలాంటి మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కేంద్ర ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి, డైరెక్టర్ ను కలిసి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారనీ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ టిఎన్జీఓల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, ఉన్నత శ్రేణి కార్యదర్శి బి.వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు బి.మధుబాబు, సూపర్ వైజర్లు శ్రీహరి, శ్రీకాంత్, సుజాత, రమ, ఉమా, స్రవంతి, చెన్నానాయక్, పురం రవి, నాగార్జున్నాచారిలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ బహిరంగ సభ ను విజయవంతం చేయండి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ ల పై బి ఆర్ ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరోమారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు.దేశంలో ఎక్కడ లేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మరియు అభివృధి పనులు పరుగులు పెడుతూ అమలు అవుతున్నాయని 4 వ తేదీన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని %ఎ% ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాద్ లో పర్యటించనున్నారని అన్నారు.ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బూత్ స్థాయి నుంచి గ్రామ పార్టీ అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు సభకు హాజరై విజయవంతం చేయాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఒక ప్రకటన లో తెలిపారు.

# వనపర్తి లోని 18, 19వ వార్డుల్లో బిఆర్ఎస్ శ్రేణుల పర్యటన

### "అబద్దాల వైరస్ రేవంత్ రెడ్డి" బిఆర్ఎస్ నేతల విమర్శ.

**వనపర్తి అక్షిత ప్రతినిధి:**





వనపర్తి జిల్లా లోని 18, 19వ వార్డుల్లో బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు విస్తృతంగా పర్యటించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు పి.రమేష్ గౌడ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పర్యటనలో పాల్గొన్న నేతలు ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అవసరమైన వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మాట్లాడుతూ %-% "బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాత పట్టణం నూతన హంగులతో అభివృద్ధి చెందింది. రోడ్ల విస్తరణ, నల్ల చెరువు ట్యాంక్‌బండ్ అభివృద్ధి, ఆలయాల పునర్నిర్మాణం, సిసి రోడ్లు, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతులు మెరుగయ్యాయి. ప్రజలు సంతృప్తిగా జీవించారు" అని తెలిపారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, కరెంట్ కోతలు, మంచినీటి కొరత ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తిలోదకాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "అబద్దాల వైరస్"గా అభివర్ణించారు.కాంగ్రెస్ నేతలు ప్రచారంలోకి వస్తే ఆసరా పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2500, ఇందిరమ్మ ఇళ్ల కుంభకోణాలపై నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్లు బండారు కృష్ణ, నాగన్న యాదవ్, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, జోహెబ్ హుస్సేన్, వార్డు నాయకులు మురళీ సాగర్, ప్యాట్ తిరుపతయ్య, మొగులాలి, పట్టణ నాయకులు సూర్యవంశం గిరి, మంద రాము, డ్యానియల్, రామకృష్ణ, బాలరాజు, రామస్వామి, ఎ.కె.పాషా, బెంగాలీ రఘు, అనాపటి రాము, తోట శ్రీను, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలి.

### తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి.



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

పెద్దమందడి మండల విద్యాశాఖకు రెగ్యులర్ మండలవిద్యాధికారులను నియమించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ప్రభుత్వని డిమాండ్ చేశారు. గురువారం తపస్ సభ్యత్వ నమోదులో భాగంగా పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి మునిగిళ్ళ పెద్దమందడి,వెల్టూరు,మద్దిగట్ల, మోజర్ల,విరాయపల్లి,పామిరెడ్డిపల్లి, బలిజపల్లి,చిన్న మందడి,అల్వాల, దొడగుంటపల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను కలిశారు.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏకీకృత సర్వీస్ రూల్స్ ను క్లియర్ చేసి ఉప విద్యాధికారుల, డైట్ లెక్చరర్స్,ఎంఈఓ ప్రమోషన్లు ఇచ్చి ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్,మండల అధ్యక్షులు నాగపూర్ ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి రవికుమార్,మండల ఇంచార్జ్ నర్మదా,జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్,మండల గౌరవ అధ్యక్షులు మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క రమేష్ మండల కార్యదర్శి తిరుపతి సురేష్ రవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బి ఎల్ వో లకు ఓటర్ నమోదు పై అవగాహన..




**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



దుండిగల్ పురపాలక కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు గండి మైసమ్మ దుండుగల్ మండల పరిధిలో పనిచేసే బి ఎల్ ఓ లకు ఓటర్ నమోదు కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమం మరియు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, ఫారం -6, ఫారం 6ఎ ఫారం 7 ఫారం 8.8 ఎ లను బిఎల్ఓ యాప్ నందు ఏ విధంగా నమోదు చేయాలి వెరిఫై చేయాలి, అదేవిధంగా 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి ఓటు నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు ఈ కార్యక్రమాలు జులై 3 నుండి జూలై 17 వరకు జరుగుతాయని కుత్బుల్లాపూర్ ఈ ఆర్ ఓ నరసింహులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ ఓ ఎస్ గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ దుండిగల్ పురపాలక కమిషనర్ వెంకటేశ్వర నాయక్ కొంపల్లి కమిషనర్ కృష్ణారెడ్డి బి ఎల్ ఓ ఎలక్షన్ ట్రైనర్ మల్లికార్జున్ బి ఎల్ ఓ లు పాల్గొన్నారు..

## ఈనెల 14 న తిరుమలగిరిలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయండి

**అడ్డగూడూరు అక్షిత ప్రతినిధి:**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈనెల 14న సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీలో జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న సందర్భగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ జన సమీకరణతో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మన గోటి జోజి, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య,గుండిగ జోసఫ్, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరు సోమయ్య, బాలెంల సైదులు,మంటిపల్లి గంగయ్య, కన్నెబోయిన లింగరాజు,కేసరపు శ్రీనివాస్ రెడ్డి, బైరెడ్డి సందీప్ రెడ్డి, మేకల పవన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల ఆర్సిఓగా బీసీ అధికారిని నియమించాలి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా బీసీ గురుకులాల ఆర్సిఓగా బీసీ అధికారిని నియమించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ గురుకులాల సెక్రెటరీ బడుగుల సైదులుకు బీసీ విద్యార్థి, యువజనసంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్సిఓ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఆఫీసుకు రాకుండా సామాన్య ప్రజలు ఆఫీసుకు వస్తే కలవకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అదేవిధంగా బీసీ గురుకుల సొసైటీలో రాష్ట్రవ్యాప్తంగా నియమించిన కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ రెగ్యులర్ ఉద్యోగాలలో రోస్టర్ పద్ధతిని పాటించకుండా బీసీ అభ్యర్థులకు దక్కాల్సిన వాటా దక్కకుండా అన్యాయం జరిగిందని సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే అక్రమంగా నియమించబడ్డ రిజర్వేషన్ కు మించి నియమించబడ్డ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించాలని బీసీ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. తక్షణమే నల్గొండ జిల్లా ఆర్సిఓని తొలగించి కొత్త ఆర్సిఓగా బీసీ వ్యక్తిని నియమించాలని సెక్రెటరీని కోరారు అందుకు సెక్రటరీ స్పందించి న్యాయం చేస్తానన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిల్ల సతీష్, చిలకల మురళి, చిమట రవి, నాగరాజు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ చేయాలని బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా గురువారం చేర్యాల పట్టణంలో మీడియా సమావేశంలో చేర్యాల బి ఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు ఒగ్గ శ్రీశైలం అధ్యక్షతన నాలుగు మండలాల యూత్ ఇన్చార్జి శివగారి అంజయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎలక్షన్లో చేర్యాల ను రెవెన్యూ డివిజన్ తప్పకుండా చేస్తామని మాట ఇచ్చి దాదాపు18 నెలలు పూర్తి కావస్తున్న ఇంత వరకు ఆ మాట ఎత్తడం లేదని, మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల్లో రెవెన్యూ డివిజన్ పేరుతో డ్రామాలు ఆడి మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లోపు రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈరోజు చేర్యాల పట్టణ ప్రజలకు 30 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం చాలా బాధాకరం అని, అర్హులైన పేద ప్రజలకు అందరికీ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ పట్టణ అధ్యక్షులు చింతల పర్శరాములు,యూత్ పట్టణ అధ్యక్షులు యాట బిక్షపతి,7వార్డు అధ్యక్షుడు కామలా అనిల్, 12వాడు అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, పాక బాలయ్యా తదితరులు పాల్గొన్నారు.

### నూజివీడు సీడ్స్ ముందు రైతులు ధర్నా..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



పండించిన సీడ్స్ కు ఎనిమిది నెలలుగా డబ్బులు ఇవ్వకపోవడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కొంపల్లి లోని నూజివీడు సీడ్స్ ముందు రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు,మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం గొరిల్లా తండాకు చెందిన గ్రామ రైతులు దాదాపు ఆరు లారీల సీడ్స్ వడ్లను ఆర్గనైజర్ సత్యనారాయణ ద్వారా నూజివీడు కంపెనీకి సరఫరా చేశారు,సరఫరా చేసి తొమ్మిది నెలలు కావస్తున్న నయాపైసా ఇవ్వలేదు మళ్లీ పెట్టుబడులకు పైసలు అవసరం పడుతుండగా అడిగినప్పుడల్లా రేపు మాపు అంటూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం దాటవేస్తుండడంతో రైతులు మూడు డీసీఎంలు,కార్ల ద్వారా కొంపెల్లిలోని నూజివీడు పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు కోటి యాభై లక్షల రూపాయలు నూజివీడు సీడ్స్ పరిశ్రమ యాజమాన్యం రైతులకు ఇవ్వాల్సి ఉందన్నారు,అంత డబ్బును దగ్గర పెట్టుకోని తొమ్మిది నెలలైనా చిల్లిగవ్వ ఇవ్వకపోవడంతో జూన్ లో వేసే మొక్కజొన్న కంది పంటలకు పెట్టుబడులు లేక ఇబ్బందులు పడుతున్నట్లు యాజమాన్యాన్ని నిలదీసినట్లు ఆర్గనైజర్ సత్యనారాయణ తెలిపారు,రైతులను వెంటబెట్టుకొని పరిశ్రమ వద్దకు వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు,ఆందోళనతో దిగువచ్చిన యాజమాన్యం ఆర్గనైజర్ సత్యనారాయణ ని లోపలికి పిలుచుకొని సంప్రదింపులు జరిపినట్లు సమాచారం, డబ్బులు చెల్లించే వరకు ఇక్కడ నుంచి వెళ్ళే ప్రసక్తేలేదని రైతులు బీస్మించుకొని కూర్చున్నారు, డబ్బులు చెల్లించకుంటే పరిశ్రమ ముందే టెంట్ వేసుకొని వంట చేసుకుంటూ ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు...


www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# దీపికా పదుకొణెకు హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ అవార్డు..

బాలీవుడ్ ముద్దుగుమ్మ దీపికా పదుకొణే గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఓం శాంతి ఓం సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ తన మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. బ్యాక్ టూ బ్యాక్ వరుస హిట్ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఇటీవల వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్న ఈ భామ తెగ వార్తలలో నిలుస్తుంది. ఆ మధ్య సందీప్ రెడ్డి వంగా, దీపికా మధ్య చిన్న పాటి కోల్డ్ వారే నడిచింది. స్పిరిట్ కోసం దీపికాని సందీప్ సంప్రదించగా, ఆమె పలు కారణాలతో తప్పుకుంది. అయితే అల్లు అర్జున్– అట్లీ సినిమాకి మాత్రం దీపికానే కథానాయికగా ఎంపికైంది. బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకూ తన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి దీపికా పదుకొణె అరుదైన గౌరవం పొందారు. ఆమెకు “హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ స్టార్ అవార్డు” లభించింది. మోషన్ పిక్చర్ క్యాటగిరీలో హాలీవుడ్ ఛాంబర్ దీపికాని ఎంపిక చేశారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హాలీవుడ్ బులేవార్డ్‌పై ఆమె పేరుతో త్వరలోనే ఒక స్టార్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇది చాలా అరుదైన అవకాశం. ప్రపంచవ్యాప్తంగా సినీ, సంగీత, టెలివిజన్, థియేటర్ రంగాల్లో ఎంతో ప్రతిష్ఠతో నిలిచే ఈ వాక్ ఆఫ్ ఫేమ్ జాబితాలో చేరడం ఒక గొప్ప గౌరవం. దీపికా ఈ గుర్తింపును పొందిన మొదటి జెనరేషన్ ఇండియన్ నటీమణుల్లో ఒకరిగా నిలిచారు.





# త్రివిక్రమ్‌ని టార్గెట్ చేస్తూ మరోసారి పూనమ్ సెటైర్స్

ఎప్పటి నుండో త్రివిక్రమ్–పూనమ్ కౌర్ మధ్య కోల్డ్ వార్ నడుస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. గత కొన్నేళ్లుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం, విమర్శలు, పరోక్ష సెటైర్లు ఇండస్ట్రీలో చర్చకు దారితీస్తూనే ఉన్నాయి. కానీ ఈ వివాదానికి అసలు మూలం ఏంటి? పూనమ్‌కు జరిగిన అన్యాయం ఏమిటి? త్రివిక్రమ్‌పై ఆమెకు ఎందుకంత వ్యతిరేకత చూపిస్తుంది? అనే ప్రశ్నలకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. ఒకప్పుడు పరోక్షంగా “గురూజీ” అంటూ కామెంట్లు చేసిన పూనమ్, తర్వాత నేరుగా త్రివిక్రమ్ పేరు ప్రస్తావిస్తూ ఘాటైన విమర్శలు చేసింది. జల్సా సినిమా సమయంలో జరిగిన ఘటనల నేపథ్యంలో త్రివిక్రమ్ తనను పట్టించుకోలేదని, ఆఫర్లు ఇవ్వనందుకే అలా చేస్తుందని కొందరు వ్యాఖ్యానించారు. దానిపై స్పందించిన పూనమ్ ఎప్పుడూ అవకాశాల కోసం నేను ఎవరినీ వేధించలేదు, రిజెక్ట్ చేసిన సినిమాలే ఎక్కువ అని పేర్కొన్నారు. త్రివిక్రమ్‌పై గతంలో ‘మా’ అసోసియేషన్‌కి ఫిర్యాదు చేశానని పూనమ్ కౌర్ స్వయంగా వెల్లడించారు. అందుకు సంబంధించిన ఆధారాలను ఇటీవలే సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారు. కానీ ఉన్నత స్థాయిలో ఉన్న దర్శకుడిపై అసోసియేషన్ చర్యలు తీసుకుందా? ఆమె ఆరోపణలకు పక్కా ఆధారాలున్నాయా? అనే విషయాల్లో ఇంకా స్పష్టత లేదు.



# ‘అఖండ-2’తో తెలుగు ఎంట్రీ

సల్మాన్‌ఖాన్ ‘బజరంగీ భాయిజాన్’ చిత్రంలో బాలనటి మున్ని పాత్ర ద్వారా దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది హర్షాలీ మల్హోత్రా. ప్రస్తుతం కొన్ని హిందీ చిత్రాలు చేస్తున్న ఈ భామ ‘అఖండ–2’ చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇస్తున్నది. ఈ సినిమాలో ఆమె జనని అనే కీలక పాత్రలో కనిపిస్తుందని చిత్రబృందం తెలిపింది.బుధవారం హర్షాలీ మెహతా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె సంప్రదాయ వస్త్రధారణలో చిరునవ్వులు చిందిస్తూ కనిపిస్తున్నది. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ‘అఖండ–2’ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మాతలు. సంయుక్త కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. దసరా కానుకగా సెప్టెంబర్ 25న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాణ సంస్థ: 14రీల్స్ ప్లస్, రచన–దర్శకత్వం: బోయపాటి శ్రీను.



# విజయాలుంటేనే ఇక్కడ విలువిస్తారు!

‘నేను కొంచెం గట్టిగా మాట్లాడితే దిల్‌రాజుకు ఆటిట్యూడ్ వచ్చిందంటారు. హీరో నితిన్‌తో చేసిన రీసెంట్ ఇంటర్వ్యూలో తనలోని గుడ్, బ్యాడ్ క్వాలిటీస్ ఏంటో చెప్పమని నితిన్ నన్నడిగాడు. ‘అల్లు అర్జున్‌కంటే నువ్వే ముందు కెరీర్ మొదలుపెట్టావ్..కానీ ఆయన రేంజ్‌కు వెళ్లలేకపోయావు’ అని ఓ శ్రేయోభిలాషిగా నా మనసులోని మాటను చెప్పా. మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం అలాంటిది. దానిని నెగెటివ్ కోణంలో చూడొద్దు’ అన్నారు అగ్ర నిర్మాత దిల్‌రాజు. ఆయన నిర్మాణంలో నితిన్ కథానాయకుడిగా నటించిన ‘తమ్ముడు’ చిత్రం ఈ నెల 4న విడుదలకానుంది. శ్రీరామ్ వేణు దర్శకుడు. ఈ సందర్భంగా బుధవారం దిల్‌రాజు పాత్రికేయులతో ముచ్చటించారు. సినిమా విశేషాలతో పాటు ఇండస్ట్రీ తాజా పరిణామాలపై ఆసక్తికరమైన అంశాల్ని పంచుకున్నారు.



# సంగీత్ శోభన్ కొత్త చిత్రం

స్వీయ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పతాకంపై నిహారిక కొణిదెల నిర్మిస్తున్న తాజా చిత్రం బుధవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంగీత్‌శోభన్, నయన్‌సారిక జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి మానసశర్మ దర్శకురాలు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ క్లాప్‌నివ్వగా, వశిష్ట కెమెరా స్విఛాన్ చేశారు. ఫాంటసీ, కామెడీ జోనర్‌లో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నామని, కథ, కథనాలు వైవిధ్యంగా ఉంటాయని చిత్రబృందం తెలిపింది.ఈ నెల 15 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెడతామని నిర్మాత నిహారిక కొణిదెల తెలిపారు. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, అశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాజు ఎడురోలు, సంగీతం: అనుదీప్‌దేవ్, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: మానసశర్మ, మహేష్ ఉప్పాల, నిర్మాత: నిహారిక కొణిదెల, దర్శకత్వం: మానసశర్మ.



# ‘వార్-2’కోసం కొత్తవ్యూహం

హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘వార్–2’ ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకురాబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన టీజర్ అంచనాల్ని రెట్టింపు చేసింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ ‘రా’ గూఢచారి పాత్రలో కనిపించనున్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ కొత్త వ్యూహంతో ముందుకురానుంది. ప్రచార కార్యక్రమాల్లో ఇద్దరు హీరోలు కలిసి పాల్గొనబోరని చెబుతున్నారు. ఇద్దరు విడివిడిగా ఈవెంట్స్‌కు హాజరవుతారట. ఈ పాన్ ఇండియా చిత్రానికి ఇద్దరు సూపర్‌స్టార్స్ ప్రధానాకర్షణగా నిలిచారని, వారిద్దరిని తెరపై చూస్తేనే ప్రేక్షకులకు థ్రిల్ ఉంటుందనే ఉద్దేశ్యంతో యష్‌రాజ్ ఫిల్మ్స్ ఈ కొత్త ప్రచార వ్యూహాన్ని అమలు చేయబోతున్నదని తెలిసింది. తొలిభాగం ‘వార్’ విషయంలో కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో అయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎన్టీఆర్–హృతిక్‌రోషన్ ప్రత్యర్థుల పాత్రల్లో కనిపించనున్నారు.

# బాలికల విద్యతో సమాజ పురోగతి..

## జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని.




**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

బాలికలు విద్యావంతులు కావడం ద్వారా సమాజ పురోగతి సాధ్యమని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని అన్నారు. విఐపి స్వచ్చంద సంస్థ ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో తెలుగు మాధ్యమ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు బహుమతుల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెద్దమందడి మండలం మోజర్ల -మద్దిగట్ల ఉన్నత పాఠశాల నుండి పదో తరగతి విద్యార్థిని హేమమాలిని సన్మానించారు.ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ అభివృద్ధి చెందాలంటే ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యమని అన్నారు.గ్రామం లో ఉన్న ప్రతి ఆడపిల్ల చదువుకునేలా ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థినికి విఐపి సంస్థ ద్వారా 25 వేల రూపాయల నగదు పురస్కారము, తల్లిదండ్రులకు వస్త్రాలు, పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విఐపి సంస్థల సభ్యులు నాగేంద్ర స్వామి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వరప్రసాదరావు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహిళ ప్రిన్సిపాల్‌ను నియమించాలి




**మిర్యాలగూడ, జూలై 3 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు మహిళా ప్రిన్సిపాల్ ను నియమించాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు.రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళ ప్రిన్సిపాల్ ని ఏర్పాటు చేయాలని కోరారు. మహిళా ప్రిన్సిపాల్ నియమించడం వల్ల విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలకు మహిళా ఉపాధ్యాయుల నియమించడమే ఉత్తమమన్నారు.అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో ఉన్న గుట్టను తొలగించడం వల్ల విద్యార్థినులకు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ ఏర్పాటు అయితదని తద్వారా విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని పొందగలుగుతారన్నారు . కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జగన్నాయక్ ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షుడు అనిల్ నాయకులు అఖిల్ బన్నీ మణి తరుణ్ కల్యాణ్ పాల్గొన్నారు.

# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**




జులై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెలో సమస్త కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. సిఐటియు మండల కమిటీ సమావేశం గొరిగే సోములు అధ్యక్షతన స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించి కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వాన్ని కదిలించాలని అన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న గత కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కుల్ని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందనిఅన్నారు.ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని,కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బందెల భిక్షం, నకిరేకంటి రాము,వంగాల మారయ్య, గాద ఎల్లయ్య, పాలం అంజయ్య, తుర్కపల్లి నరేష్, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులతో మాట్లాడుతూ తమ సమస్యలను తెలుసుకొని సర్వే నిర్వహించడం జరిగింది. సర్వేలో కళాశాలలో మౌలిక వసతులు లేక కళాశాల ప్రహరీ గోడ లేకపోవడం ద్వారా కళాశాలలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు తీసుకుంటూ సాయంత్రం వేళలో కళాశాలను అపరిశుభ్రపరచడం జరుగుతుంది. ఉదయం కళాశాలకు రాగానే ప్రాంగాణం అంతా కూడా అస్తవ్యస్తంగా మారి విద్యార్థులు కళాశాలలో కూర్చొని స్థితిగా మారుతుంది. కళాశాలలో క్లాస్ రూముల్లో బెంచీలు,ఫ్యాన్స్ కిటికీలు సరిగ్గా లేకపోవడం ఇబ్బందిగా మారుతుంది. ఖాళీగా ఉన్న పీడీ పోస్టును భర్తీ చేయాలి. లైబ్రరీ ఉంటే అందులో పేపర్స్ రాకపోవడం ద్వారా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలకు బస్సు నడపాలని అన్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ కళాశాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు గుండాల ప్రసాద్,గంటెపాక శివకుమార్,గుండాల నరేష్,గట్టు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## పూర్తి చేసిన ఇంటిని సొంత ఖర్చులతో గృహప్రవేశం చేస్తా

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండల కేంద్రంలో స్థానిక కళ్యాణ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పాత్రాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎంపీ చామల కుమార్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి హాజరైనారు. మొదట చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కే. హైమవతి. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట్ట మండలాల లబ్దిదారులకు 636 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, రేపటి నుండే ఇండ్ల నిర్మాణం చేపట్టి మూడు నెలల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణ ప్రగతిని బట్టి వారం పది రోజులకు ఒకసారి బిల్లులు మంజూరు అవుతాయని, ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి విధిగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. అనంతరం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పేదవారికి ఇల్లు కట్టివలేదని, మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ నికి 3000 ఇండ్లు మంజూరు అయినాయని గుర్తు చేశారు. జులై 14న మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. రైతుల భూ సమస్యలను భూభారతి ద్వార శాశ్వత పరిష్కారం చేయడానికి రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అసలైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. చేర్యాల పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ అయ్యేలా ముఖ్యమంత్రి దృష్టికి మరియు రెవెన్యూ మంత్రి దృష్టికి తీసుకెళ్లి డివిజన్ అయ్యేలా కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇంటిని మొదట పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి వచ్చి స్వంత ఖర్చులతో గృహ ప్రవేశం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, సిద్దిపేట ఆర్డీవో సదానందం, జెడ్పిసిఓ రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ ఏడి గ్రౌండ్ వాటర్ నాగరాజు, చేర్యాల ఎంపీడీవో మహబూబ్ అలీ, ఎమ్మార్వో దిలీప్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, నాలుగు మండలాల మండల శాఖ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల మరియు గ్రామాల నాయకులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# దండోరాకుపురుడు పోసిన ఈదుమూడికి పాదాభివందనం

**- దప్పు చెప్పు సిర్ర చిటికెన పుల్ల గూటం శబ్దంతోనే సమసమాజన్నీ నిర్మిస్తాం**

**- ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం ని ఘనంగా నిర్వహించాలి**

**- వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించాలి**

**- మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ**

**నాంపల్లి, అక్షిత న్యూస్:**




ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఎస్సీ వర్గీకరణ కల సాకారం 1994జూలై 7న, ఈదుమూడి ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్. 20మందితో మొదలైన మాదిగ దండోరా ఉద్యమం మాదిగ అమర వీరుల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వర్గీకరణ అమలు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్ రెడ్డి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మార్పీఎస్ పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.మాదిగ హక్కుల దండోరా 31ఏండ్ల ఉద్యమ పోరాటం ఈ విజయం ప్రతి మాదిగ బిడ్డల త్యాగ ఫలం. ఈ ఉద్యమం లో ఎంతో మంది దండోరా కార్యకర్తలు తమ ప్రాణాలను ఫనంగ పెట్టి జాతి లక్ష్యం కోసం పోరాటం చేశారు. ఈ పోరాటంలో అశువులు బాసిన మాదిగ అమర వీరులు పొన్నాల సురేందర్, తెల్లబండ్ల రవి, మీరా సాహెబ్, దామోదర్, మహేష్, భారతి మాదిగల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరుల పాదాలకు అంకితం చేస్తున్నాము. అదేవిదంగా యావత్తు ఈ సమాజానికి అంకితం చేస్తున్నాము మాదిగ దండోరా కార్యకర్తల రక్త మాంసముద్దల సాక్షిగా ఎంతో మంది కార్యకర్తల శ్రమతో ఎమ్మార్పీఎస్ ఎన్నో విజయాలు సాధించింది గుండె జబ్బుల పిల్లలకు ఆరోగ్య శ్రీ పథకం వృద్దులు వితంతువులు వికలాంగులు ఆర్టీసీ కార్మికులసమ్మెకు అండగా ఎస్సీ ఉపకులాలకు తహసిల్దార్ ద్వారా ధ్రువీకరణ పత్రం తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 10లక్షల ఎక్స్ గ్రేసియా ఇంటికో ఉద్యోగం తెల్ల రేషన్ కార్డు పేదలకు 4కేజీ ల నుండి 6కేజీ ల పెంచింది ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఢిల్లీ స్థాయిలో పోరాడి సాధించింది. మహిళ అత్యాచారాలను అరికట్టడానికి 34పాస్ట్రాక్ కోర్టులు సాధించింది. తెలంగాణ ఉద్యమానికి అండగా యూటీ అంటే యుద్ధమే అని నిలిచింది. తెలంగాణ లో దొరల తెలంగాణ కాదు సామాజిక అణగారిన వర్గాల తెలంగాణ రావాలని కోరింది ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ కట్ ఆఫ్ మార్కులు తగ్గించాలని డిమాండ్ చేసింది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజంలో ఉండబడే అన్ని వర్గాలకు అండగా నిలిచిన ఏకైక ఉద్యమం మాదిగ దండోరా ఉద్యమం మాదిగలకుఈ సమాజంలో ఆత్మ గౌరవాని నిలబెట్టింది. ఈదుమూడి పురటి గడ్డ ఉద్యమాలకు కన్నతల్లిగా ఆ కన్న తల్లీ దండోరాకు పురుడు పోసిన ఈదుముడికి పాదాభి వందనం చేస్తూ ఉద్యమం పుట్టిందే ఈదుమూడిలో ఈదుమూడి పురిటి గడ్డమాదిగల పుణ్యక్షేత్రం గా వర్ధిల్లాలని మనమందరం కోరుకుందాం.

# అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

## చికిత్స కోసం యశోదాలో చేరిక

**హైదరాబాద్, అక్షిత న్యూస్:**



:బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్ సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

# చిత్రాల పైరసీతో భారీ బిజినెస్

## కేటుగాడిని అరెస్ట్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు

**హైదరాబాద్, అక్షిత న్యూస్:**

టాలీవుడ్‌లో విడుదలైన పలు భారీ చిత్రాలను పైరసీ చేసి.. వాటి ద్వారా భారీగా నగదు దండుకుంటున్న కిరణ్ కుమార్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి భారీగా పైరసీ సినిమ్గా÷ల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కిరణ్ కుమార్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు విచారిస్తున్నారు. టాలీవుడ్‌లో దాదాపు 40 పెద్ద సినిమాలను అతడు పైరసీ చేసినట్లు గుర్తించారు. ఈ సినిమాలను హెచ్‌డీ ప్రింట్ రూపంలో పైరసీ చేసి విక్రయించినట్లు కనుగొన్నారు. ఈ భారీ చిత్రాలను పైరసీ చేయడం వల్ల టాలీవుడ్ పరిశ్రమకు రూ. 3,700 కోట్లు నష్టం వాటిల్లిందని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు. మరోవైపు కామ్ కార్డ్ ద్వారా సినిమాలను పైరసీ చేసినట్లు పోలీసుల ఎదుట కిరణ్ కుమార్ ఒప్పుకున్నాడు. సినిమా థియేటర్లలోనే పైరసీ చేసి వాటిని అతడు మాఫియాకి విక్రయించేవాడు. వన్ తమిళ్ ఎమ్‌వీ సంస్థకు ఈ పైరసీ సినిమాలను అతడు విక్రయించాడు. ఇలా ఒక్కొక్క సినిమాకి అతడు 400 క్రిఎ÷-టో కరెన్సీని తీసుకున్నాడు. స్ప్రింటోతోపాటు బిట్ కాయిన్స్ రూపంలో వారి నుంచి కిరణ్ కుమార్ నగదు వసూల్ చేశారు. బిట్ కాయన్స్, క్రిప్టో రూపంలో వచ్చిన నగదును గూగుల్ పే ద్వారా ఇండియన్ కరెన్సీకి అతడు మార్చుకున్నట్లు విచారణలో సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. ఇటీవల విడుదలైన కన్నప్ప, పెళ్లికాని ప్రసాద్, గేమ్ చేంజర్, రాజధాని సినిమాలకు చెందిన్గ÷ల్స్‌ను కిరణ్ కుమార్ నుంచి సైబర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ల్గ÷దరాబాద్ థియేటర్లలోనే కామ్ కార్డు ద్వారా కిరణ్ ఈ సినిమాలు రికార్డింగ్ చేసినట్లు సైబర్ పోలీసులు గుర్తించారు. ఏడాదిన్నర కాలంలో దాదాపు 40 పెద్దపెద్ద సినిమాలను పైరసీ చేసినట్లు నిందితుడు అంగీకరించాడు. వాటిల్లో తెలుగు, తమిళ సినిమాలు ఉన్నాయి. ఇప్పటివరకూ 65 సినిమాలను రికార్డు చేసినట్లు కిరణ్ కుమార్ పేర్కొన్నారు. వన్ తమిళ్‌బ్లాస్టర్, వన్ తమిళ్‌ఎమ్‌వీ, 5 మూవీరూల్జ్, వెబ్ సైట్లకు ఈ పైరసీ సినిమాలను విక్రయించినట్లు తెలుస్తోంది. తండేల్, సింగిల్, కిస్మత్ (హిందీ), రోమాంటిక్, గేమ్ ఆన్, పెళ్లి కానీ ప్రసాద్, రాజధాని్గ÷ల్స్, ప్రతిరోజు పండుగే చిత్రాలు అతడు పైరసీ చేసిన జాబితాలో ఉన్నాయి. సినిమా హాళ్లకు వెళ్లి అనువైన చోట టిక్కెట్ బుకింగ్ చేసుకుని పైరసీకి ప్లాన్ చేసాడని గుర్తించారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 4 జులై 2025 | పేజీలు : 8

## తుర్కయంజాల్లో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్




వార్త 8లో

## సీజనల్ వ్యాధుల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సీజనల్ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.గురువారం ఆమె నల్గొండ జిల్లా, పీఏ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని



ఏఎన్ సి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ ,ఓపి, మాత, శిశుమరణాల రిజిస్టర్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. తగినన్ని మందులు స్టాక్ ఉన్నాయా? అలాగే సీజనల్ వ్యాధులతో ఆసుపత్రికి వస్తున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాల కారణంగా రాబోయే 3 నెలలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాథమిక వైద్య ఆరోగ్య...మిగతా 2లో



## ఫార్మసిటి రద్దు చేస్తామని కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

వార్త 8లో



## వార్డు వైజ్ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

వార్త 8లో

## రియంబర్స్‌మెంట్ ఫీజు బకాయిలకై పిడిఎస్‌యు ధర్నా

వార్త 2లో



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన 72 విద్యాసంస్థల బందు పిలుపులో భాగంగా భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించి సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

## సీఎంఆర్ లక్ష్యాన్ని

# అధిగమించాలి

### అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

రబీ 2023- 24 కు సంబంధించి మిగిలిపోయిన కష్టం మిల్లింగ్ రైస్(సిఎం ఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా రైస్ మిల్లర్లతో కోరారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు.



వార్త 2లో



## రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

వార్త 8లో

# రియంబర్స్‌మెంట్ ఫీజు బకాయిలకై పిడిఎస్ యు ధర్నా







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన 72 విద్యాసంస్థల బందు పిలుపులో భాగంగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో డిగ్రీ, పీజీ తరగతులు బహిష్కరించి విద్యార్థులు గురువారం భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించి సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రియంబర్స్మెంట్ విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కసబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే పవన్, టిఎస్ యు జిల్లా అధ్యక్షులు కొండేటి మురళి పాల్గొని మాట్లాడుతూ ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయనుందని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసిన రూపాయ లేదంటూనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు, రైతు బీమా, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలకు నిధులు చెల్లిస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్లకు, ఫీజు రియంబర్స్మెంట్లకు ఎందుకు బడ్జెట్ లేదని ప్రశ్నించారు. మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు ప్రతినెలా లక్షల్లో జీతాలు ఇస్తుండ్రు ప్రపంచ అందాల పోటీలు నిర్వహించి 200 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లు చెల్లిస్తున్నారు కానీ ఈ పథకం ద్వారా చదువుకునే పేద విద్యార్థులకు ఎందుకు తోడ్పడడం లేదని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలన్నారు. స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ ప్రభుత్వాల బిక్ష కాదని విద్యార్థుల హక్కు అని నినదించారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న పిడిఎస్ యు నాయకులు ఎస్కె సోయల్, మాధవి, స్వాతి, ఉమామహేశ్వరి, స్వప్న, రాజు, వెంకటేష్, ప్రభాకర్ లకు ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు హరి, ప్రజా సంఘాల వేదిక నాయకులు రామన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు బొంగరాల నరసింహ, నాయుడు సంఘీభావం తెలిపారు.

# బాలకార్మికులను గుర్తించేందుకు తనిఖీలు


## కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

జూలై 1 నుండి జూలై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రెస్క్యూ టీమ్ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాల కార్మికులు పని చేసే ప్రాంతాల్లో వారిని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని హెూటళ్ళు, పూల దుకాణాలు, మెకానిక్ షాపులు, నిర్మాణ రంగం, భిక్షాటన, ఇటుక బట్టీలు, ఇతర చోట్ల, ప్రమాదకర ప్రాంతాలలో పని చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి రెస్క్యూ టీమ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారిపై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికుల పిల్లలను బాలల సంరక్షణ కమిటీ కి అప్పగించి వారి సంక్షేమంకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలలు పాఠశాల, కళాశాల లో ఉండాలని, పనిలో ఉండవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరాల లోపు, 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలలను పని లో పెట్టుకున్నా, వారిని లైంగికంగా



వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారి కి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం అందించాలని అన్నారు. జులై 1 నుండి జులై 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ లో తప్పి పోయిన, నిరాదరణ కు గురైన, పని లో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు. గుర్తించిన బాల కార్మికుల సంరక్షణ, వారికి విద్య అందించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి డి.ఇందిరా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ , డీసీపీఓ, రెస్క్యూ టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ,ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ఆమె చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పీఏ పల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిపై తీసుకున్న చర్యలు, సంబంధిత వ్యక్తులకు జారీచేసిన నోటీసుల వివరాలు, తదితర వివరాలను తహసిల్దార్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కింద వచ్చిన అన్ని దరఖాస్తులకు ముందుగా నోటీసులు జారీ చేయాలని, అన్ని వివరాలను పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, నోటీసును సైతం పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్బంగా పనుల నిమిత్తం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులలు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూరిబా గాంధీబాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పాఠశాల పరిశుభ్రతను,వంట గదిని, టాయ్ లెట్లు, విద్యార్థుల చదువు, భోజనం,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీఎంఆర్ లక్ష్యాన్ని అధిగమించాలి

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రబీ 2023- 24 కు సంబంధించి మిగిలిపోయిన కష్టం మిల్లింగ్ రైస్(సిఎం ఆర్) లక్ష్యాన్ని వారంలోపు పూర్తిచేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా రైస్ మిల్లర్లతో కోరారు.గురువారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు. 2023- 24 రబీ సీఎంఆర్ కు సంభందించి ఇంకా 73 ఏ సి కే లు చెల్లించాల్సి ఉందని, అందువల్ల రైస్ మిల్లర్లు వారంరోజుల్లో చెల్లించడంతో పాటు 2024- 25 రబికి సంబంధించిన సిఎంఆర్ ను సైతం వేగవంతం చేయాలని ఆయన కోరారు. సీఎం ఆర్ చెల్లింపులో నిర్లక్ష్యం చేయవద్దని ,జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తే ఇబ్బంది ఉండదని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు మిల్లర్లు సిఎంఆర్ చెల్లించాలని కోరారు. పౌరసరఫరాల విభాగం డిప్యూటీ



తహసిల్దారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ , రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్, రైస్ మిల్లర్లు,పౌర సరఫరాల శాఖ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు, ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని జిల్లా బీసీ శాఖ అధికారికి అందించిన బీసీ సంక్షేమ సంఘం

**-జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు బీసీ సంక్షేమ శాఖ ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిని జీ జ్యోతి కి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నాటికి పూలే చిత్రపటాలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తామని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం నాడు ప్రారంభించామని దాన్లో భాగంగానే నేడు ఖమ్మంలోని కలెక్టర్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా ప్రత్యేక అధికారిణి జ్యోతి ని కలిసి చిత్రపటాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడేపల్లి కృష్ణమాచారి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు మహిళా విభాగం అధ్యక్షురాలు నలమాస సుగుణ ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు వేల్పుల కృష్ణయ్య వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టుకు హాజరుకానందుకు ఇద్దరు అరెస్టు..

**నంగునూరు, అక్షిత ప్రతినిధి:**

గురువారము రెండు వేరువేరు కేసులలో ఇద్దరు వ్యక్తులు బోడ తిరుపతిరెడ్డి తండ్రి పేరు లింగారెడ్డి గ్రామం గణపురం నంగునూరు మండలం 2019లో కేసు నెంబర్ 142 / 2019 కేసులో , ఆరే ఉప్పలయ్య తండ్రి మైసయ్య గ్రామం బెక్కల్ మద్దూరు మండలం2020 సంవత్సరంలో కేసు నెంబర్ 126/ 2020 కేసులలో కోర్టు పేషీలకు హాజరు కానందున న్యాయస్థానం పైన నాన్ బెలేబుల్ అరెస్టు వారంటూ ఎన్ బి డబ్లు జారీ చేయగా ఇద్దరిని రాజగోపాల్పేట ఎస్ ఐ , యం డి అసిప్ కస్టడీలోకి తీసుకొని న్యాయస్థానం సిద్దిపేట ముందు హాజరుపరచగా కోర్టు వారిద్దరికీ రిమాండ్ విధిస్తూ కరీంనగర్ జిల్లా జైలుకి పంపించమన్నరు.

# కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

**ఈ నేల 9న దేశవ్యాప్త సమ్మెను జ యప్రదం చేయాలి**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య**

**దేవరకొండ, అక్షిత ప్రతినిధి :**



కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేసేవరకు మోడీ ప్రభుత్వం పై కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు.బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు కొండమల్లేపలి గ్రామపంచాయతీ ఈవో,డాకు నాయక్ కి సమ్మె నోటిస్ అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మో డీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు.వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు.ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు.వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ఆపకపోతే జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె మోడీ ప్రభుత్వానికి ఒక గుణపాఠం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఓడపల్లి యాదగిరి, వస్కుల అలివేలు,సాలమ్మ, పూలమ్మ, బక్కయ్య, నిర్మల, రావులమ్మ, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల అమలు

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి గురువారం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు సిఆర్ఆర్(ఎస్.సి.పి.) నిధులు 50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ తొలి విడతలో గుడిసెల్లో ఉన్న నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని ఇంకా ఎవరైనా గుడిసెలలో ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు రాని పక్షంలో ప్రతిపాదనలు అందించాలని వెంటనే మంజూరు చేస్తామని దశల వారీగా మిగిలిన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. గ్రామంలో గుడిసెలో ఉంటున్న వారి ఫోటోలు తీసుకొని రావాలని మంత్రి తెలిపారు. గ్రామంలో నిరుపేదలైన అర్హులకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత ఎంపీడీఓ అశోక్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు వేపకుంట్ల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖకు సహకరించాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.ఈ సందర్భంగా ఎసిపి సదానందం మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలువ్యాపా రస్తులుప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ను షేర్ చేయవద్దని సూచించారు.

# 2002.. 2003 యస్ యస్ సి బ్యాచ్ జెడ్పిఎస్ఎస్ క్రీడా సామాగ్రి బహుకరణ





**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలం లో గల ఐనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు ఎస్ ఎస్ సి 2002-2003 బ్యాచ్ చెందిన వారు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శారీరక దృఢత్వాన్ని పెంపొందించే విధంగా ఉండడానికి దాదాపు 20,000 రూపాయల క్రీడా సామాగ్రిని రసులాబాద్ మాజీ సర్పంచ్ పచిమడ్ల స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు జే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల యొక్క సహకారం చాలా అభినందనీయమని విద్యార్థులకు వారి యొక్క క్రమశిక్షణను పెంపొందించడానికి చాలా తోడ్పడుతుందని అన్నారు. ఇకముందు కూడా ఇలాంటి సహకారం అందించాలని అభిప్రాయప డ్డారు. అదేవిధంగాపచ్చిమ ట్లస్వామిమాట్లాడతూ క్రీడా సామాగ్రిని సరియైనవిధంగా ఉపయోగించు కొని భవిష్యత్తులో దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా అభివృద్ధి చెందాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి చెట్ల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ పాఠశాల ఆవరణను ఆహ్లాదకరంగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కు భారీ సంఖ్యలో పాల్గొనాలి...

### పిసిసి ప్రతినిధి.. సత్యనారాయణరావు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించేకాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుల సమ్మేళనానికి 04-07-2025 ఏఐసీసీఅధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ డివిజన్ కమిటీలు మాజీ జెడ్పిటీసీలు ఎంపీటీసీలు ఎంపీపీలు సర్పంచులు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ కిసాన్ బీసీ ఎస్సీ సెల్అధ్యక్షులు గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు పార్టీ అభిమానులు ప్రతీ ఒక్కరు భారీ సంఖ్యలోహాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ పిసిసి ప్రతినిధి సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు లీడర్లు అభిమానులుభారీ సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చెయ్యాలని ఆయన తెలియజేసారు.



# దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం

### భగవంత్ రావు చనిపోవడం గ్రామ ప్రజలకు తీరని లోటు

### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**డిండి, అక్షిత ప్రతినిధి :**



డిండి మండలం రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంత్ రావు మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం రుద్రాయిగూడెం గ్రామంలో భగవంత్ రావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంత్ రావు మృతి చెందడం గ్రామ ప్రజలకు తీరని లోటు అని ఆయన అన్నారు. భగవంత్ రావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంత్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట మాధవరం శ్రీనివాస్ రావు, పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు,టీవీన్ రెడ్డి,వల్లపు రెడ్డి, మాజీ ఎంపీపీ మాధవరం సునీత జనార్దన్ రావు, చింతపల్లి సుభాష్, ముత్యపు రావు, మాధవరం జనార్దన్ రావు, ఉప్పుగంటి ప్రశాంత్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, జంగి రెడ్డి, ముత్యాలు,గొడుగు వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ,ఎర్ర యాదగిరి, నాగవరం వెంకటేశ్వర్ రావు, తండు వెంకటయ్య, దశ్రు నాయక్,నాగవరం రాజ్, తండు చంద్రయ్య, శ్రీనివాస్ చారి,గుర్రం సురేష్, చరణ్, తదితరులు ఉన్నారు.

# వ్యక్తిగత శుభ్రతతోనే అంటూ వ్యాధులు దూరం..

### రాజగోపాలపేట పి హెచ్ సి విద్యాధికారి డాక్టర్ సరిత..

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే అంటువ్యాధులు దూరమవుతాయని రాజగోపాలపేట పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సరిత తెలుపుతూ గురువారం నంగునూరు మండలం పాలమాకుల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ బాలుర వసతి గృహం ను ఆమె పరిశీలించి మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో పొడి బట్టలను వాడుకోవాలన్నారు. తడి బట్టలు వాడడం వల్ల అలర్జీ లాంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. భోజనం చేసే ముందు సబ్బుతో చేతులను శుభ్రం చేసుకున్న తర్వాతనే తినాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే స్థానిక వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. అనంతరం హాస్టల్లోని వంటగది, విద్యార్థులు విశ్రాంతి తీసుకుని గదులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పరిసరాల శుభ్రత తో పాటు పిల్లల వ్యక్తిగత శుభ్రత పై స్థానిక వార్డెన్ గణేష్ కు పలు సూచనలు చేశారు. 65 మంది హాస్టల్ విద్యార్థులకు రక్తహీనతకు సంబంధించి పరీక్షలు నిర్వహించి లోపం ఉన్న విద్యార్థులకు అవగాహన కల్పించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, హెచ్ ఈ ఓ స్వామి, హెల్త్ సూపర్వైజర్ అనురాధ, స్థానిక హెల్త్ అసిస్టెంట్ మహేందర్, ఏఎన్ఎం జ్యోతి, ఆశ సిబ్బంది కవిత, మనెమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు

**డిండి, అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జన్మదిన సందర్బంగా డిండి మండల కేంద్రంలోని మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాలు నాయక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జరుపుల లక్ష్మి తిరుపతి,యువజన కాంగ్రెస్ డిండి మండల అధ్యక్షులు గడ్డమీది సాయి, యువజన కాంగ్రెస్ డిండి మండల వైస్ ప్రెసిడెంట్ ఎలిమినేటి వెన్నెల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుమిత్ రెడ్డి, వంకేశ్వరం వెంకటయ్య, బాధమోని శ్రీనివాస్,ఖలీమ్, పల్ల ప్రభాకర్ రెడ్డి, చింతపల్లి నరేష్, నూకం వెంకటేష్, పొలం లక్ష్మణ్, భీముడు, కయ్యుమ్, ఉమర్, వావిల్లా సలయ్య, వావిల్లా అంజి, తీజ్ నాయక్, కిషన్, జంతుక వెంకటయ్య, రాజు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# శేరిగూడ నుండి ఇబ్రహీంపట్నం వరకు చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించండి

## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్





**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శేరిగూడ నుండి ఇబ్రహీంపట్నం వరకు చెరువు కట్టకి ఇరు వైపుల ఉన్న చెట్ల వలన వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. కావున వెంటనే తగు చర్యలు చేపట్టి రోడ్డు పైకి పెరుగుతున్న చెట్లను తొలగించాలని గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బిజేపీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర, బీజేవైఎం జిల్లా నాయకులు అనిల్, విజయ్, రూపక్ , బీజేపీ మున్సిపల్ నాయకులు జోర్రిగల అశోక్,ఆకుల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి జడ్పిటిసి బరిలో బిజెపి అభ్యర్థిగా పాగర్తి సుధాకర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి జడ్పిటిసి ఎన్నికల బరిలో బిజెపి



పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్త కొత్తూరు గ్రామానికి చెందిన పాగర్తి సుధాకర్ 20 ఏళ్లు వామపక్ష పార్టీలో పని చేశారు. బీసీ నాయకుడిగా పాలేరు నియోజకవర్గంలో గుర్తింపు పొందాడు. ఖమ్మం జిల్లాలో రజక సంఘం అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారు. బిజెపి పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి మండల కార్యదర్శి ఆ తర్వాత మండల అధ్యక్షుడిగా ఎదిగాడు. రాబోయే జెడ్పిటిసి ఎన్నికల్లో రిజర్వేషన్ జనరల్ అయిన బీసీ అయిన బిజెపి అభ్యర్థిగా బరిలో దిగటానికి చాప కింద నీరులా పార్టీని అభివృద్ధి చేస్తూ వ్యూహం రచిస్తున్నారు.బిజెపి పార్టీ మాత్రమే కాకుండా పాగర్తి సుధాకర్ కు వ్యక్తిగత పరిచయాలు వామపక్ష పార్టీలో పనిచేసిన అనుభవం బీసీ ఉద్యమకారుడిగా నాయకుడిగా మండలంలోని అన్ని గ్రామాలలో ఆయనకంటూ ప్రత్యేకమైన అభిమానులు ఉన్నారు.మండలంలో పదుల సంఖ్యలో ఉన్నబిజేపి కార్యకర్తలను బిజెపి మండల అధ్యక్షుడుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత నేలకొండపల్లి మండలంలో 6 వేలకు పైగా బీజేపీ పార్టీ సభ్యత్వాలు నమోదు చేసి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు. ప్రధాన ప్రత్యర్థి పార్టీలు జనరల్ స్థానంలో బీసీలకు ఎలాగూ అవకాశం ఇవ్వవు కాబట్టి జడ్పిటిసి



స్థానం జనరల్ అయినా బీసీ అయినా బిజెపి నుంచి బీసీ అభ్యర్థిగా పాగర్తి సుధాకర్ పోటీలో ఉంటాడు.ఒకవేళ మహిళకు రిజర్వేషన్ కేటాయించిన సుధాకర్ సతీమణి బరిలో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నారు. మండలంలోని అన్ని ఎంపిటిసి స్థానాలలో అన్ని గ్రామ పంచాయతీలలో బిజెపి అభ్యర్థులను బరిలో దించేందుకు వ్యూహాలు పన్నుతున్నారు.ఏది ఏమైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేలకొండపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడిగా పాగర్తి సుధాకర్ ఓ సంచలనం సృష్టించబోతున్నారు.

# గుంతల మాయమైన రోడ్లలో వరి నాట్లతో సిపిఎం నిరసన

## దుబ్బాక గ్రామంలో ప్రమాదకరంగా మారిన గుంతలను వెంటనే పూడ్చి నూతన రోడ్డు వేయాలి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

దుబ్బాక గ్రామంలో గుంతల మయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రామన్నపేట -అమ్మనబోలు ప్రధాన రోడ్డును నూతనంగా నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, శాఖ కార్యదర్శి గుండాల ప్రసాద్ డిమాండ్ చేశారు.దుబ్బాక గ్రామ సిపిఎం ఆధ్వర్యంలో చెరువును తలపిస్తున్న రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలపడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ రామన్నపేట-అమ్మనబోలు రోడ్డు వర్షాలకు గుంతల మయంగా మారి ప్రమాదాలు కు కారణమవుతుందని అనేకసార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని వర్షం వస్తే రోడ్లు మొత్తం చెరువుమయంగా మారి ప్రజలు ఇబ్బందిగా మారుతున్నారని వెంటనే అధికారులు నూతన రోడ్డు వేసి దుబ్బాకలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను వెంటనే యుద్ధ ప్రాతిపదికన తక్షణ మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను సమీకరించి రామన్నపేట ఆర్%డ%బి కార్యాలయాన్ని ముట్టడించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గట్టు నరసింహ, పైళ్ళ పాపయ్య,డివైఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్, గుండాల అనిల్, పుట్టల ఉదయ్ కుమార్,గాదె రాజకుమార్,గట్టు సుందర్, పైళ్ల లింగస్వామి,గుండాల అక్షిత,గట్టు రమణ,గుండాల సాయి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి బాధ్యతలు నాకు ఇవ్వాలి

## ఇబ్రహీంపట్నం మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

## ఇబ్రహీంపట్నం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పర్టీ మండల నూతన అధ్యక్ష పదవికి నామినేషన్ వెసిన ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్. ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న రమేష్ నామినేషన్ పత్రాలు ఏ బ్లాక్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ భూపతి గాళ్ళ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ కి నామినేషన్ పత్రాలు దాకలు చేశారు. ఈ సందర్బంగా ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి నా మీద నమ్మకం తో ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తే నమ్మకం తో, బాధ్యతతో చేశాను అని, ఇప్పుడు కూడా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు నా మీద నమ్మకం తో నాకు మండల అధ్యక్ష పదవి ఇస్తే మండల్ లో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటాను అని, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజల్లో కి తీసుకెళ్తాము అని, కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి కృషి చేశాను అని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు ఏ సమస్య లు వున్నా ఎమ్మెల్యే రంగన్న సహకారం తో పరిష్కారం చేయడం జరిగింది. కావున నా మీద నమ్మకం తో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలి అని ఆయన కోరాడు.

# రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా డా.యలమంచి ఉదయ్ కిరణ్ కి సత్కారం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మకమైన హానరి డాక్టరేట్ , నేషనల్ సేవారత్న అవార్డుల పురస్కారం లు అందుకున్న సందర్భంగా తమ బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి యలమంచి ఉదయ్ కిరణ్ విశిష్టమైన ప్రజాసేవా దృక్పదం తో చేసిన కార్యక్ర మాలను గుర్తించి రెండు అవార్డుల పురస్కారం లకు గాను శాలువాతో సత్కరించి, ఆయనకు ఇటీవల లభించిన క్రింది గౌరవాలను అభినందించారు. ?? సేవారత్న నేషనల్ అవార్డు ?? సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ ఇది యలమంచి ఉదయ్ కిరణ్ సేవా పయనానికి గౌరవప్రదమైన గుర్తింపు. ప్రజల సంక్షేమం కోసం నిబద్ధంగా నడిచే ఆయన మార్గం, ఈ గౌరవంతో మరింత స్పూర్తిని పొంది ప్రజా సేవలో నిబద్ధత కలిగిన సేవలు అందించాలని అభిలషించారు.

# పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు మూడు స్వచ్ ఆటోలు.

## డ్రైవర్లకు కీస్ అందజేసిన పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బి ఏ హెచ్ ఇ ఎల్ చౌరస్తా వరకు మరియు సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు చెందిన 3 స్వచ్ ఆటోలను డీసీ మోహన్ రెడ్డి , ఎ ఎమ్ ఓ హెచ్ డాక్టర్ రవి , కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి డ్రైవర్ల కి వెహికిల్ కీస్ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బి హెచ్ ఇ ఎల్ చౌరస్తా వరకు మరియు సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు చెందిన 3 స్వచ్ ఆటోలను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, పారిశుధ్య నిర్వహణ లో భాగంగా చెత్త సేకరణ కొరకై చందానగర్ సర్కిల్ పరిధిలోని స్వచ్ ఆటోలను లబ్ధిదారులకు స్వచ్ ఆటోలను అందించడం ఎంతో అభినందనీయమని,ప్రధాన రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుంది అని వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని, అదేవిధంగా ఆటోలు కాలనీ లలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి డంప్ యార్డ్ కి తరలిస్తారని, వీధులలో పేరుకుపోయిన చెత్తకుప్పలను కుడా తొలగిస్తారని, స్వచ్ఛ కాలనీ లు గా తీర్చిద్దిదటంలో ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయి అని, ప్రతి కాలనీ పరిశుభ్రత పాటించినప్పుడే రోగాలను దరిచేరకుండా చేయగలమని, అన్ని కాలనీ లు పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ హైదరాబాద్ స్వచ్ శేరిలింగంపల్లి గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, మన పరిసర ప్రాంతాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఇంట్లో చెత్తను తడి చెత్త ,పొడి చెత్తగా వేరు చేసి ఆటో వచ్చినప్పుడు ఆటోవారికి అందివ్వాలి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ ఆటోల ను కాలనీలలో సక్రమమైన మార్గం లో ఉపయోగించాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు . ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ , నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నర్సింహా గౌడ్, నర్సింహా, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# పోల్కంపల్లి మాజీ ఎంపిటిసి కళమ్మ మృతి

**నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత సత్తు వెంకటరమణారెడ్డి**

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:పోల్కంపల్లి మాజీ ఎంపిటిసి సభ్యురాలు చెరుకూరి కళమ్మ ( 50 ) మరణించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం కన్నుమూశారు. పోల్కంపల్లి, నాగన్ పల్లి ఎంపిటిసిగా సిపియం పార్టీ నుండి 2001 నుండి 2006 వరకు ఆమె ప్రాతినిధ్యం వహించారు. కళమ్మ ఆకస్మిక మరణంతో ఆమె ఎంపిటిసి గా సేవలందించిన పోల్కంపల్లి , నాగన్ పల్లి గ్రామాలలో విషాదచాయలు అలముకున్నాయి. కళమ్మ మృతి పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే ప్రజా ప్రతినిధిగా కళమ్మ నిస్వార్థంగా ప్రజలకు సేవలందించారని ఆయన గుర్తుచేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి కళమ్మ మృతదేహానికి నివాళులర్పించి , కుటుంబసభ్యులను పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దేరంగుల నర్సింహ్మ , మాజీ సర్పంచులు దానయ్య గౌడ్ , చెరుకూరి అండాలుగిరి , మాజీ ఎంపిటిసి చెరుకూరి మంగ రవీందర్ , ధనరాజ్ , భాస్కర్ రెడ్డి , యాదయ్య , కృష్ణ , వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్ ప్రధాని,రేవంత్ ఇంకో పదేళ్లు సిఎం చేయడమే నా లక్ష్యం

## తన సతీమణి, మంత్రి కొండా సురేఖతో కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ తో భేటీ అయిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భారత్ జోడో యాత్రతో దేశంలోని ప్రతి పేదవాడి సమస్యలు తెలుసుకుంటూ, ముందుకు కదులుతున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమని తన లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పేర్కొన్నారు. తాను బీసీనని బీసీల కోసం కడదాకా కొట్లాడుతా అంటూ ఆయన ప్రకటించారు. తన సతీమణి, రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో, కాంగ్రెస్ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లాలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై ఆమెకు కొండా దంపతులు సుదీర్ఘంగా వివరించారు. వారు చెప్పిన అంశాలు మీనాక్షి నటరాజన్ సావధానంగా విన్నట్టు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తీసుకెళ్ళగా... అన్ని అంశాలు పరిష్కరిస్తానని సానుకూలంగా మీనాక్షి చెప్పినట్టు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాను అణగారిన వర్గాల కోసం పని చేస్తానని... ఆ వర్గంలో తాను బలమైన నేతను అయిందున అందరూ తన దగ్గరికి వస్తారని చెప్పారు. పేదల సమస్యలు తీర్చుతున్నాను... కాబట్టే జనం తన దగ్గరికి వస్తారని చెప్పుకొచ్చారు. తనకి ప్రజాబలం ఉందని, పనిచేసే వారిపైనే రాళ్ళు వేస్తారని అన్నారు. నడిచే ఎద్దునే పొడుస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు. పార్టీ ఎవరికి టికెట్లు ఇచ్చినా, గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మీనాక్షితో చెప్పానన్నారు. తమను పార్టీ ఉపయోగించుకోవాలని చెప్పినట్టు వెల్లడించారు. తన సేవలు పార్టీకి అవసరమని మీనాక్షి ఉద్ఘాటించినట్టు వివరించారు. కాంగ్రెస్ పార్టీని బతికించడమే తన ఉద్దేశ్యం అన్నారు. రేవంతన్నను ఇంకో పదేండ్లు ముఖ్యమంత్రిగా చూడాలని అనుకుంటున్నట్టు చెప్పారు. బీసీ బిడ్డ అయిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు అండగా నిలుస్తానని వివరించారు. తాను కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పుకొచ్చారు.

# రవికుమార్ యాదవ్ కు ధన్యవాదాలు తెల్పిన ఎస్సీ మోర్చ నూతన అధ్యక్షులు పత్తి బసవ శివ..



**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక బిజెపి కంటెస్టెంట్ ఎమ్మెల్యే, బిజెపి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు , శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ మారబోయిన రవికుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపిన మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి బసవ శివ, మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్ కు చెందిన పత్తి బసవ శివ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి పార్టీ కి నేను అందించిన సేవలను గుర్తించి మియాపూర్ డివిజన్ బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్ష పదవి బాధ్యత ఇచ్చిన సందర్భంగా ఇంచార్జీ మార బోయిన రవి కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపి శాలువతో సత్కరించి, సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ కాలనీ వాసులు కులపెద్దలుచల్ల నరసింహ,కళ్లెం వెంకన్న, కళ్లెం బ్రహ్మానందం బిజెపి కార్యకర్తలు గరుడ సురేష్ కుమార్ గరుడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాశ మైలారం ఘటనలో గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందించిన కట్లశేఖర్ రెడ్డి..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఇటీవల పాశ మైలారం లోని సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటన లో తీవ్రంగా గాయపడి హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదినగూడా లో గల ప్రణం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి వైద్యులను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్ల శేఖర్ రెడ్డి,ఈ సందర్భంగా కాట్ల శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ పాశ మైలారం సిగాచి పరిశ్రమ లో జరిగిన పేలుడు ఘటన దురదృష్టకరమని, తీవ్ర విచారం వ్యక్తం చేస్తు తనన్ను తీవ్రంగా కలిచివేసింది అని కట్ల శేఖర్ రెడ్డి, తెలిపారు, ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఆశాభావం వ్యక్తం చేస్తూ,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరగాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సంఘటన అత్యంత దురదృష్టకరమని, దీనిపై ఆరోగ్య శాఖ పర్యవేక్షించాలని కట్ల శేఖర్ రెడ్డి కోరుతూ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు చేయూతగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందించారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల శేఖర్ రెడ్డి.



# త్వరగా కోలుకుంటున్నా...!

## ప్రజల కోసం పోరాటం మాత్రం ఆగదు...!!

## టెలి కాన్ఫరెన్స్ లో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ మోహినాబాద్‌లోని తన స్వగృహంలో... విశ్రాంతి తీసుకుం టున్నా... పార్టీ పట్ల నిబద్ధత, ప్రజల పట్ల బాధ్యతను మరువని నాయ కత్వ గుణాన్ని మరోసారి చాటారు... ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.

శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతిలో ఉన్న ఎమ్మెల్యే తన ఆరోగ్య పరిస్థితి, సాగునీటి సమస్యలు, కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, అభివృద్ధి కార్యక్రమాల పై... గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా జనగామ పార్టీ నాయకులు, కార్యకర్తలతో... సంభాషించారు. అభివృద్ధి, బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అంశాల పై చర్చించారు. స్థానిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పై వివరాలు తెలుసుకుని, అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. ఆరోగ్య పరిస్థితిపై:“నేను జూన్ 11న జారి పడి తీవ్రంగా గాయపడ్డాను.శస్త్ర చికిత్స అనంతరం వేగంగా కోలుకుంటున్నాను.8వారాల పాటు కదలకుండా విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచించారు.ఆసుపత్రిలో ఉండగా ప్రజలు, నాయకులు దేవాలయాల్లో పూజలు చేశారు. ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు.కోలుకున్న వెంటనే ముందుగా కొమురవెల్లి, తర్వాత జనగామకు వస్తాను.

సాగునీటి సమస్యలపై:

“ధర్మసాగర్ నుంచి గాండిరామారం వరకు నాలుగు పంపుల్లో కేవలం ఒకదానిని మాత్రమే ఆన్ చేశారు.

మిగతా పంపుల విషయంలో అధికారుల నిర్లక్ష్యం, బాధ్యత రాహిత్యం తేలిపోతోంది. ఈ విషయాన్ని మంత్రి గారికి వెంటనే తెలియజేస్తాను.తపస్‌పల్లి, బొమ్మకూరు, లద్దునూరు, కన్నెబోయిన గూడెం, చిట్కోడూరు సహా అన్ని రిజర్వాయర్లను 15 రోజుల్లో నింపే ప్రయత్నం చేస్తాను.” వ్యవసాయ పనులపై సూచనలు:

“వర్షాలు పడుతున్న నేపథ్యంలో నార్లు వేసుకొని, త్వరగా సాగు పనులు పూర్తిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వచ్చే ఎన్నికల సమయంలో సమయం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి.”

సంక్షేమ పథకాల అమలు:

“కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు తహసీల్దార్ ద్వారా పంపిణీ చేసుకోవాలి.

ఇప్పటికే 160 చెక్కులు సిద్ధంగా ఉన్నాయి. మండల వారీగా మూడురోజుల్లో పంపిణీ జరుగుతుంది.”

స్థానిక ఎన్నికలపై దృష్టి:

“ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకే అందించడం దురదృష్టకరం.మనమంతా ఐక్యంగా పనిచేయాలి. గెలుపు గుర్రాలను ఎంపిక చేయాలి.ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపికకు ఈ వారం రోజులలో మండలస్థాయి నాయకులు, ఇంచార్జ్‌లు అభిప్రాయం ఇవ్వాలి.‘మీరు నన్ను గెలిపించారు, నేను మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటాను’ అని నాయకులకు స్పష్టం చేశారు...”



# వార్డు వైజ్ ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు చేయాలి

### మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగముగా ట్రేడ్ లైసెన్స్ లేని వాణిజ్య భవనాలకు ట్రేడ్ లైసెన్స్ ఇచ్చి, రెన్యువల్ లైసెన్స్ వారికి రెన్యువల్ అయ్యేలా, ప్రాపర్టీ టాక్స్ వార్డు వైజ్ లిస్ట్ తీసి వార్డు ఆఫీసర్స్, బిల్లు కలెక్టర్లు పన్ను వసూలు చేయాలని మునిసిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం స్థానిక మునిసిపల్ మీటింగ్ హాలులో జరిగిన వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారీ , రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పట్టణములోని ప్రభుత్వ భవనాలకు ఉన్న ప్రాపర్టీ టాక్స్ లిస్ట్ తీసి వారందరికీ నోటీసులు పంపాలని ఆయన ఆదేశించారు. ప్రాపర్టీ టాక్స్, తాగునీటి వాడకం చార్జీలు, ట్రేడ్ లైసెన్స్, అడ్వర్టైజ్మెంట్ పన్నులు సకాలములో చెల్లించి, పట్టణ అభివృద్ధి పనులకు తోడ్పడాలని ఆయన సూచించారు. సమావేశంలో మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జీ. జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటరమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్.సాంబయ్య, యంఏ. మాజిద్ ఖాన్, శంకర్, సంగీత్, ఎల్లయ్య వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి

### అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

### సిపిఎం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రేషన్ కార్డు దరఖాస్తులను ఆలస్యం చేయకుండా వేగవంతం చేసి అరులైన పేదలందరికీ రేషన్ కార్డులు అంది ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జిల్లాల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ లాల్ బహుదూర్ కు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదలకు సకాలంలో రేషన్ కార్డును అందివ్వాలని అన్నారు.దరఖాస్తు చేసుకొని 15 రోజులు గడుస్తున్న రోజు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ,మీ సేవకేంద్రాల చుట్టూ ప్రజలు తిరగాల్సి వస్తుందనిఅన్నారు.అధికారులు భూభారతి పేరుతో గ్రామాలలో తిరగడం మూలంగా దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సి వస్తుందని అన్నారు. తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి నూతన కార్డులను అందివ్వాలని అన్నారు. దరఖాస్తుకు స్పందించిన తహసిల్దార్ సెక్షన్ అధికారులను పిలిచి సమీక్షించి వెంటనే పూర్తి చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్,మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు మెట్టు శ్రావణ్ కుమార్ ప్రజానాట్యమడుగు జిల్లా అధ్యక్షుడు గంటపాక శివ కుమార్, శాఖా కార్యదర్శులు గోగు లింగస్వామి శానకొండ వెంకటేశ్వర్లు, పుట్టల ఉదయ్ కుమార్, ఆమనగంటి శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్లో యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్

### ముఖ్య అతిథులకు పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ రామ్ రెడ్డి, అరవింద్

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**




ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ను నియోజకవర్గం అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు తుర్కయంజాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి జిల్లా ఇంచార్జ్ రాంరెడ్డి ,అరవింద్, అసెంబ్లీ ఇంచార్జెస్ మోసిన్,భరత్ గౌడ్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపట్టడం జరిగింది. కావున వాటి గురించి ప్రజలకు వివరించి ప్రజలతో మమేకంఅయి , కాంగ్రెస్ పార్టీ నిరహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్ని రాబోయ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలనీ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ బాలశివుడు గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి నాగార్జున యశ్వంత్, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రటరీ బాలశివుడు గౌడ్ , జిల్లా జనరల్ సెక్రటరీ రామకృష్ణ యాదవ్ , జిల్లా సెక్రటరీ అనుకిరణ్ రెడ్డి, నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ అమరేందర్ హరికృష్ణ ఇమ్రాన్, నియోజకవర్గం కమిటీ సభ్యులు రావుల నాగరాజ్ సాయి ప్రణయ్ గుడ్ల అర్జున్, మండల్ మున్సిపాలిటీ అధ్యక్షులు అనీష్ రెడ్డి బిక్షపతి రాఘవ విష్ణు నితిన్ ప్రణీత్ యాదవ్ విజయ్, మండల్ మున్సి పాలిటీ కమిటీ సభ్యులు, యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫార్మసిటి రద్దు చేస్తామని కాలయాపన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఫార్మాసిటీ వ్యతిరేక కమిటీ

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



ఫార్మా సిటీ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో గురువారం రోజు కురమిద్ద గ్రామం నుంచి తాటిపర్తి, నానాక్నగర్ మీదుగా మేడిపల్లి వరకు ఫార్మసిటీ బాధిత రైతులు, రైతు కూలీలు, గ్రామస్తులు పాదయాత్ర చేశారు. గతంలో ప్రతిపక్షం లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఫార్మా సిటీ రద్దు చేస్తామని, భూములు, వ్యవసాయం కాపాడుతామని, హామీలు ఇచ్చి, ఓట్లు వేయించుకుని గెలిచారు. ఇక్కడ వచ్చిన ప్రతీ నాయకుడికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పదవులు వచ్చాయి. కానీ ఇప్పుడు సీఎం దగ్గర నుంచి ప్రతీ ఒక్కరు మాట మార్చి, ఫార్మా సిటీ జీవో ని రద్దు చెయ్యకపోగా, మళ్ళీ రైతుల భూములు ఇయ్యాలని మోసం చేస్తున్నారు. ఇప్పటి వరకు మేము మీ భూములు కాపాడుతాం అని నమ్మించి ఇప్పుడు భూములు ఇయ్యవలసిందే అని జులుం చేస్తున్నారు.రైతులకి పంటలు రుణాలు, రైతు భరోసా రాకుండా చేసి రైతులని టార్చర్ పెట్టి భూములు గుంజుకోవటానికి చూస్తున్నారు. కాబట్టి ఇక ఈ మోసానికి వ్యతిరేకంగా మరల మేము ఉద్యమం మొదలు పెట్టాము. ఇందులో భాగంగా గురువారం రోజు ఈ పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్రలో మాకు సంఘీ భావం తెలుపుతూ తెలంగాణ పీపుల్స్ జేఏసీ జాయింట్ కన్వీనర్ కన్నెగంటి రవి , మానవ హక్కుల వేదిక నుంచి విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ బాబు రావు , హై కోర్టు అడ్వకేట్ శ్రీకాంత్ ముఖ్య అతిదులుగా వచ్చారు. ఈ యాత్రలో కురమిద్ద, తాటిపర్తి, నానాక్నగర్ మాజీ సర్పంచులు రాజ శేఖర్ రెడ్డి, దూస రమేష్, దంతుక పెద్దయ్య, ఫార్మా సిటీ వ్యతిరేక కమిటీ సభ్యులు కవుల సరస్వతి, కుందారపు నారాయణ, కానేమోని గణేష్, మహిపాల్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, అనంత్ రెడ్డి, అనసూయమ్మ, శ్రీకాంత్ నాయక్, జక్కుల వెంకటేష్, ఆరెపల్లి లింగం, దేవోజీ, పంగ వినోద్ రెడ్డి, గోదాసు నర్సింహా, బర్ల మల్లేష్, భగవంత్ రెడ్డి, అభిలాష్, పాపి రెడ్డి, విస్లావత్ రాజు, విస్లావత్ శంకర్, నాలుగు గ్రామాల రైతులు, మహిళలు, రైతు కూలీలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

